జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No : TELTEL/2008/24799
సంపుటి: 19
సంచిక: 10
పేజీలు: 12
వెల: రూ.5
ఆదిలాబాద్, హైదరాబాద్ గురువారం 19 మార్చి 2026

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు
ఉగాది శుభాకాంక్షలు

నేడు ఉగాది పండుగ సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(శుక్రవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

# ఉగాది పచ్చడి వైశిష్ట్యం

## కాలంలో మార్పులను తట్టుకునే ఔషధం



**తెలుగువారి కొత్త సంవత్సరం ప్రారంభం కానుంది. తెలుగు పంచాంగం ప్రకారం చైత్రమాసం శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగతో కొత్త సంవత్సరం ఆరంభం కానుంది. ఈ ఏడాది ఉగాది పండుగ మార్చి 19న వచ్చింది. ఉగాది పండుగ రోజు అందరూ కచ్చితంగా ఉగాది పచ్చడి తినాలని పండితులు చెబుతుంటారు. అసలు ఆ రోజు ఉగాది పచ్చడి ఎందుకు తినాలి. ఎన్ని రోజులు వసంత గమన శుభవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. రేవతి నక్షత్ర ప్రవేశంతో.. చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం రోజున ఉగాది పండుగ .. శ్రీ పరాభవ నామ సంవత్సర కాలగమనం ఆరంభమవుతుంది. ఉగాది పచ్చడిని ఒక్కో చోట ఒక్కో విధంగా తయారు చేస్తుంటారు. అందులో తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులను తప్పకుండా ఉండేలా చూస్తారు. ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు చింతపండు, జామకాయలు, బెల్లం, జీలకర్ర, మిరపకాయ వంటివి వాడుతుంటారు. ఇన్ని కలిపి చేసిన ఉగాది పచ్చడిని ఒక మహౌషధమని అంటారు పెద్దలు.**

శ్రీశైలం,మార్చి18(ప్రజాజ్యోతి): ఈ ఉగాది పచ్చడిని ఈ పండుగ నుంచి శ్రీరామనవమి వరకూ లేదాచైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ ఉంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని. ఆ సంవత్సరమంతా రోగాలేవీ దరిచేరవనే నమ్మకం కూడా ఉంది. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం ఉగాది పచ్చడిని నింబకుసుమ భక్షణం...అశోకకళికా ప్రాశనం అంటారు. రుతువులలో వచ్చే మార్పుల వల్ల వచ్చే రోగాల నుంచి రక్షణగా, ఈ పచ్చడిని ఔషధంగా తీసుకోవడం పూర్వం నుంచే అనవాయితీగా వస్తోంది. పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది.

# తెలంగాణ సిఎస్ పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్,మార్చి18(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పదవీ కాలం పొడిగింపుపై గత కొద్దిరోజులుగా సాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన సర్వీసును మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక ఉత్తర్వులు అందాయి. తాజా పొడిగింపుతో రామకృష్ణారావు జూన్ నెలాఖరు వరకు తెలంగాణ సీఎస్‌గా బాధ్యతలు నిర్వహించ నున్నారు.



# ఆర్టీసీ ఉద్యోగులకు సంస్థ షాక్

## ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్ రద్దు

హైదరాబాద్, మార్చి18(ప్రజాజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బిగ్ షాక్ ఇచ్చింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద ఇచ్చే స్పెషల్ ఇంక్రిమెంట్‌ను రద్దు చేస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ బోర్డు తీర్మానం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇకపై ఉద్యోగులు, వారి జీవిత



భాగస్వామి.. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నా ఈ ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వబోమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ సర్క్యులర్ జారీ చేసింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద స్పెషల్ క్యాజువల్ లీవ్ మాత్రమే కొనసాగుతుందని తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. గతంలో ఈ స్కామ్ ద్వారా కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేవారు.
















# సంపాదకీయం

## పరాభవనామ ఉగాది!

కాలం ఒక ప్రవాహం! కాలం దైవ స్వరూపం. నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ ప్రకృతి ఎప్పుడు మొదలయ్యిందో తెలియదు కానీ..మానవుడు తనకు ఊహ తెలిసి, జ్ఞానం సముపార్జించాక సూర్యచంద్రుల గతులను బట్టి..కాల నిర్ణయం చేశాడిన చెబుతారు. పురాణాల ప్రకారం కాలం అనంతం. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది! చైత్రమాసం...వసంత రుతువు కూడా కాలానికి మార్పుగా గుర్తించాలి. ఉగాది నుంచే బ్రహ్మదేవుడు సృష్టి ఆరంభించాడని, యుగాది కాస్తా ఉగాది అయ్యిందన్న ప్రచారం కూడా ఉంది. కాలాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్లు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. అలా ఉగాది పండుగను తొలి అడుగుగా గుర్తించాడు. చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు. ఇది ఇలా ఉంచితే మన దేశంలో పుష్య-మాఘ మాసాలు పంటలు పండి ప్రకృతి రసభరితంగా ఉండేకాలం. ప్రజలు తమ శ్రమ ఫలితాన్ని కట్టెదుట చూస్తూ పొంగి పోతారు.ఇదే మొదట్లో మన సంవత్సరాది. దీనిని సూచించే దినం మకర సంక్రమణం.ఇది మార్గశిర-పుష్య-మాఘమాసాల మధ్యన వచ్చేది విషువత్కాలం. విషువత్కాలమంటే పగలూ రాత్రీ సరిసమానంగా ఉండే కాలం. సమరాంత్రిందివే కాలే విషువత్ అన్నాడు అమరసింహుడు. ఈ విషువత్తులు రెండు.మకర సంక్రాంత్రి అలాంటి విషువత్తు లలో ఒకటి. ఈనాటి నుంచి ప్రకృతిలో క్రొత్త క్రొత్త మార్పులు కలగడం ఆరంభం అవుతుంది.మనకొక సంవత్సరమైతే దేవతలకొక దినం. వారి దినం మేషంతో ప్రారంభమౌతోంది; మానవుడు ఋతువులు తన లెక్కలకు ముందు వెనుకలుగా రావడం చూచి, సూర్యచారాన్ని తక్కిన గ్రహాల చారాన్ని లెక్కలు కట్టసాగాడు.సూర్యుడు విషువత్తులో ప్రవేశించిన నాటినుంచి లెక్కకట్టి రాసులు విభజించాడు. ఈవిధంగా నభో మండలం- 12 భాగాలు అయినది. ఆరాసులతోనే మాస సంకేతం చేసుకున్నాడు. సూర్యుడు ఒక రాశినుంచి మరొకరాశికి ప్రవేశించడానికి దాదాపు 30, 31 దినాలవుతుంది. కాని చంద్రుని వృద్ధిక్షయాలతో ఏర్పడిన నెలకు, తర్వాత సూర్యమానపు నెలకూ క్రమంగా నెలవారా రావడం మొదలైంది. చంద్రమానానికి 19 సం.లకు ఏడు అదనపు నెలలు చేర్చి రెండు మానాలను సర్దుకోవలసి వచ్చించి.కనుకనే ప్రతి మూడోఏటా చంద్రమాన సం.లో ఒక అధిక మాసం వస్తూవుంటుంది. నిజానికి చంద్రమానమే వేదకాలం నుంచి ఆచరణలో ఉన్నదేమో!! సౌరమానం వ్యవహారంలో ఉన్న ప్రాంతాలలోనూ వైదిక కర్మలకు చంద్రమానాన్ని అనుసరించడమే దీని ప్రాచీనతకు ప్రమాణం. ఉత్తరాయణం వసంత రుతువు శుక్ల పక్షం ప్యాడ్యమి తిథి.. ఉగాది పండుగ ఈ ఏడాది మార్చి 19న వచ్చింది. అనాదిగా వస్తున్న ఈ ఉగాది.. 'యుగాది'. అన్న సంస్కృత పదం నుంచి పుట్టింది. మన వేదాలకు మంత్ర సృష్టి జరిగిన రోజు. సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజు. కాలం వసంతంలోకి అడుగు పెట్టిన రోజునే ఉగాది. పండుగగా, కొత్తసంవత్సరాదిగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ ఉగాది జరుపుకోవడం ఆచారంగా వస్తోంది. మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులోనూ ఉగాది అయితే దాన్ని ఏకోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగఉగాది. ఉగాది నాటికి చుట్టు పక్కన ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో, నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. ఉగాది పండుగ వెనక ఉన్న కథనాన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెప్తారు. ఉగాది.. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. జన్మ ఆయుష్షు అని అర్థాలు ఉన్నాయి. వీటికి అది ఉగాది అంటే ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి ఆయుష్షుడు మొదటిరోజునే ఉగాదిగా మారిందంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే కలియుగం మొదలైందని.. త్రేతాయుగంలో ఉగాది రోజే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందని మరో కథనం.. ఈ రోజే శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో సోమకాసురుని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించాడని, బ్రహ్మదేవుడు సృష్టిని మొదలు పెట్టిన రోజే ఉగాదని అంటారు. మొదటి తెలుగు చక్రవర్తి శాలివాహనుడు. ఉగాది రోజునే సింహాసనాన్ని అధిష్టించాడనేది కూడా ప్రచారంలో ఉంది. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగగా పేరుగాంచింది. అయితే, తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉగాదిని గొప్పగా జరుపు కుంటారు.. కర్నాటకలో ఉగాదిమహారాష్ట్రలో గుడిపాడ్వా, తమిళనాడులో 'పుత్తాండు అనే పేరుతో, కేరళలో 'విషు', పంజాబ్‌లో 'వైశాఖీ', బెంగాల్లో పొయ్లా బైశాఖ్ ' అనే పేర్లతో ఉగాది జరుపుకుంటారు. రెండు మూడు రోజుల ముందు నుంచే పండగ పనులు మొదలవుతాయి. ఉగాది రోజు పొద్దున్నే ఇంటిని శుభ్రం చేసుకుంటారు. తైల అభ్యంగన స్నానం చేసి గుమ్మానికి మామిడి తోరణాలు, వేపాకు తోరణాలు కడతారు. కొత్త బట్టలు వేసుకొని కొత్త కుండ కొనడంతో సందడి మొదలవుతుంది. ఒకవైపు పచ్చడి తయారు చేస్తుంటే..మరోవైపు వేడివేడిగా భక్ష్యాలు తయారవు తుంటాయి. ఉగాది పచ్చడి...వంటలు ఇష్టమైన దేవునికి నైవేద్యంగా పెట్టి కొత్త సంవత్సరం అంతా శుభం కలగాలని కోరకుంటారు. తర్వాత ఇంటిల్ల పాది పరగడపున ఉగాది పచ్చడి తిని, తర్వాత.. భక్ష్యాలు తింటారు. కొత్త పసులు, కొత్త వ్యాపారాలు కూడా ఉగాది నాడు మొదలు పెడుతుంటారు కొందరు. ఉగాది రోజు పంచాంగ శ్రవణం చేస్తారు. ఈ పంచాంగ శ్రవణం వినడం పట్ల ఈ సంవత్సరంలో జరగబోయే మంచి చెడులతో పాటు పరిణామాలు తెలుసుకుంటారు. కలియుగంలో నక్షత్ర ఫలితాలతో పాటు రాశిఫలాలు.. ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు తెలుసుకుంటారు. ఇది జాగ్రత్తగా నడుచుకోవడానికి ఉపయోగపడుతుంది.

## గవర్నర్ ప్రసంగంలో అబద్దాలు చెప్పిస్తారా?



మూడవపేజీ తరువాయి..

దిశా దశ లేదని ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు.'అప్పుల కుప్పలా రాష్ట్రం ఉంటే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని భ్రమలు కల్పిస్తున్నారు. ఇది ఎట్లా సాధ్యమో చెప్పాలి. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు 5 శాతం పడిపోయాయి. ఆర్థిక క్రమశిక్షణ లేని.. అప్పుల జాతర రాష్ట్రంలో నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి పాలన రైతుల పట్ల యమపాశంగా మారింది. ఉత్తర తెలంగాణలో జరిగిన పంట నష్టానికి పరిహారం ఇంత వరకూ ఇవ్వలేదు. రైతు భరోసా కోసం రైతులు ఎదురు చూస్తున్నారు' అని అన్నారు.

# రాష్ట్రం సిగలో మరో మణిహారం

మూడవపేజీ తరువాయి..

బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి. బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖి చర్చించే ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. నెల 22న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేయనున్నారు. అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే ర్గి÷నైరీ యూనిట్ కి శంకుస్థాపన కూడా చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు రైతులతో వ్యవసాయరంగంలోని కీలక అంశాలపై ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే ఈ వేదిక నుండే ముఖ్యమంత్రిగారు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. నర్మెట్టలో ప్రారంభమవుతున్న ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు మైలురాయిగా నిలవనుంది. దీని ద్వారా ఆయిల్ పామ్ రైతుల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గి, రైతుల ఆదాయం పెరుగుటకు దోహదపడనుంది. రైతులు మరియు ప్రజా ప్రతినిధుల విజజప్తి మేరకు, కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి మద్ధతు లేకపోయిన గత ఖరీఫ్ లో మొక్కజొన్న కొనుగోళ్లు చేసినట్లు, ఈ యాసంగి కూడా ప్రభుత్వం కొనుగోళ్లు చేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

## ఇరాన్‌కు వరుస ఎదురు దెబ్బలు

మూడవపేజీ తరువాయి..

సైతం ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు. ఆయనతో పాటు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కోర్(ఐఆర్‌జీసీ) పారామిలిటరీ దళం 'బసిజ్ ఫోర్స్' కమాండర్ గోలం రెజా సోలేమానీ, పెద్ద సంఖ్యలో మిలిటరీ ఉన్నతాధికారులు తమ దాడుల్లో మృతిచెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. జ్రాయెల్ దాడులకు ప్రతిగా ఆదేశంలోని 100 టార్గెట్లను లక్ష్యంగా చేసుకున్నట్టు ఇరాన్ తెలిపింది. ఉద్రిక్తతలను తగ్గించే ప్రతిపాదనను ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తోసిపుచ్చారు. శాంతికి ఇది సమయం కాదని, ఓటమిని అంగీకరించి నష్టపరిహారం ఇచ్చేంతవరకూ అమెరికా, ఇజ్రాయెల్‌తో శాంతి కుదరదని చెప్పారు. హార్మూజ్ జలసంధిని మళ్లీ ప్రారంభించేందుకు అమెరికా సైన్యం భారీ సైనిక చర్యకు దిగింది. ఇరాన్ తీరప్రాంతంలో ఉన్న కఠిన రక్షణ గల మిస్సైల్ స్థావరాలపై 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రే టర్ బాంబులను వరుసగా ప్రయోగించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ స్థావరాల్లో ఉన్న యాంటీ షిప్ క్రూజ్ మిస్సైళ్లు హార్మూజ్ మార్గంలో ప్రయాణించే అంతర్జాతీయ నౌకలకు పెద్ద ముప్పుగా మా రినట్లు తెలిపింది.

## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

మూడవపేజీ తరువాయి..

ఉండదని ప్రధాని మోదీ అన్నారు.ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ పక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు.

## గవర్నర్ ప్రసంగం.. దార్శనికతకు అద్దం

మూడవపేజీ తరువాయి..

తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతీపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు.

## మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ


మూడవపేజీ తరువాయి..

ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంతో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్‌మిట్ చేయలేదని అప్పుడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంతో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు.

## రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్

మూడవపేజీ తరువాయి..

చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోందని అన్నారు. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలన్నారు. ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిచిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని పేర్కొన్నారు. బ్జడెట్‌లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదని మండిపడ్డారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం కేవలం మాటల్లో చెబుతున్నదే తప్ప, ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ నిధులను విడుదల చేయడం లేదని అన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల జరిగిన నష్టంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెంటనే నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధర లేకపోవడంతో పాటు వర్షాల కారణంగా అన్నదాతలు నష్టపోతున్నారని తెలిపారు. 25 శాతం పంట.. దళారుల చేతికి వెళ్లిందని అన్నారు. పంటల బీమా అమలు చేయడం లేదని విమర్శించారు. వడగండ్ల వానతో రైతులు నష్టపోయారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని... వెంటనే ఇవ్వాలన్నారు. రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.మొక్కజొన్న రైతులను కాంగ్రెస్ సర్కార్ ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మార్షల్స్ దురుసుగా ప్రవర్తించారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద ఎమ్మెల్యేల నుంచి మక్కలు, కందులు లాక్కున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీశ్‌రావు చేతికి గాయమైంది. గాయం కావడంతో హరీశ్‌రావు చేతి నుంచి రక్తం కూడా వచ్చింది. మరోవైపు అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి చేతిలో నుంచి చీఫ్ మార్షల్ కరుణాకర్ మక్కలు లాక్కొని కిందపడబోశారు. మార్షల్స్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద కూర్చొని నిరసన తెలిపారు. మార్షల్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## రాష్ట్రాలకు అదనంగా మరో పదిశాతం ఎల్‌పిజి

మూడవపేజీ తరువాయి..

అదనంగా మరో 10 శాతం కమర్షియల్ ఎల్‌పీజీ అందించేందుకు అంగీకరించింది. అయితే ఎల్‌పీజీ భారాన్ని తగ్గించి పైప్డ్ నేచురల్ గ్యాస్ వాడకాన్ని పెంచే రాష్ట్రాలకు మాత్రమే ఈ అదనపు సరఫరా వర్తిస్తుందని తెలిపింది. ఆ ప్రకారం ఎల్పీజీ నుంచి పీఎన్‌జీకి మారేలా రాష్ట్రాలు ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం చేయాల్సి ఉంటుంది. దేశీయ వంటగ్యాస్ సరఫరాకు ఆటకం కలగకుండా చూడటం, వాణిజ్య అవసరాల కోసం గ్యాస్ కొరత తీర్చడం ప్రభుత్వ ముఖ్యోద్దేశమని పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలిపారు. సీజీడీ అప్లికేషన్ల అప్రూవల్, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లయితే 1 శాతం అదనపు కేటాయింపులు జరుపుతామని, డీమ్డ్ సీజీడీ పర్మిషన్లు ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేస్తే 2 శాతం, రోడ్ల తవ్వకం, మరమ్మతు పథకం ప్రవేశపెడితే 3 శాతం, వార్షిక రెంటల్/లీజ్ తగ్గిస్తే 4 శాతం అదనపు కేటాయింపులు జరుపుతామని ఆమె చెప్పారు. ఎల్‌పీజీ అంశం ఇంకా ఆందోళనకరంగానే ఉన్నప్పటికే ఆన్‌లైన్ బుకింగ్ పరిస్థితి మెరుగుపడిందని సుజాత శర్మ తెలిపారు. ఈనెల 17న 2,300కు పైగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్టు చెప్పారు. చాలా రాష్ట్రాలు ఇప్పటికే స్టేట్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కాగా, ఎల్పీజీ సరఫరాలపై ఒత్తిడిని తగ్గించేందుకు హాస్పిటాలిటీ, రెస్టారెంట్లతో సహా పలు రంగాలకు కిరోసిన్, బొగ్గు సరఫరాలకు కేంద్రం ఇప్పటికే ఆదేశాలిచ్చింది.

## పాన్‌తో ఆధార్ లింక్

మూడవపేజీ తరువాయి..

పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ఆధార్ కార్డుతో పాటు అదనపు డాక్యుమెంట్లను కూడా జత చేయాల్సి ఉంటుంది. కేవలం ఆధార్‌తోనే పాన్ పొందాలనుకుంటే మాత్రం మార్చి 31వ తేదీయే తుది గడువు అని కేంద్రానికి చెందిన కామన్ సర్వీస్ సెంటర్ తెలిపింది. బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి పాన్ కార్డు అత్యంత కీలకమనే సంగతి తెలిసిందే. ఇప్పటివరకు నూతన పాన్ కార్డు కోసం ఆధార్ కార్డు కాపీ ఇస్తే సరిపోయేది. అయితే ఏప్రిల్ 1 నుంచి ఆధార్‌తో పాటు బర్త్ సర్టిఫికెట్, ఓటర్ ఐడీ కార్డు, మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ వంటి వాటిల్లో ఏదో ఒకటి జత చేయాల్సి ఉంటుంది. ఎప్రిల్ ఒకటి తర్వాత పాత పాన్ దరఖాస్తు ఫారాలను కూడా అనుమతించేది ఉండదని కామన్ సర్వీస్ సెంటర్ పేర్కొంది. ఏప్రిల్ 1 నుంచి పాన్ దరఖాస్తు ఫారాలు కూడా మారతాయని, కొత్తవి అందుబాటులోకి వస్తాయని కామన్ సర్వీస్ సెంటర్ తెలిపింది. అలాగే ఆన్‌లైన్‌లో కొత్త పాన్ కార్డు దరఖాస్తు కోసం బీబితితిబిబ ÷ఔజీని, ఖసనీబిၧజీని వెబ్‌సైట్లను సందర్శించాలని పేర్కొంది.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

మూడవపేజీ తరువాయి..

2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు.

**PUBLIC NOTICE**

This to inform to the general public at large that, Myanamwar Sunanda W/o Ramu R/o H.No. 1-149, Village Muthnoor, Mdl: Inderavelly, Dist. Adilabad is the owner of Plot No. 75, measuring 30' x 60'=1800 Sq.Ft, in Sy.No. 56/1, 56/2, 56/3 & 56/4, situated at Mavala, Adilabad, and she is availing a loan of Rs. 32,00,000/- from State Bank of India, Br. Shivaji Chowk, Adilabad.

That, the original link document No. 686/2003 is been lost.

If anyone has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 7 days of the publication of this Notice, with all documents of claim and title.

If any one finds the above document kindly handover to undersigned.

If anyone got/found the above document No. 686/2003, they shall handed over to the bank.

If no objection is received within 7 days, and if any claim and objection arise, it shall be deemed to have been waived

Dt: 18-03-2026

**Bipin Kumar Patel**
Advocate,
ADARSH Building,
N.H.No.44, Adilabad
Cell: 9440005500

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 19 మార్చి 2026 | సంపుటి: 19 | సంచిక: 10 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాష్ట్రాలకు అదనంగా మరో పదిశాతం ఎల్‌పిజి

**తాజాగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం**

న్యూఢిల్లీ,మార్చి18(ప్రజాజ్యోతి): ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా దేశంలో తలెత్తిన ఎల్‌పీజీ కొరతను అధిగమించేందుకు కేంద్రం మరో కీలక ప్రకటన చేసింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మిగతా 2లో..

## పాన్‌తో ఆధార్ లింక్

మార్చి 31 వరకు గడువు

న్యూఢిల్లీ,మార్చి18(ప్రజాజ్యోతి): కొత్త పాన్ కార్డు పొందాలనుకుంటే దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు కాపీని జత చేస్తే సరిపోతుంది. అయితే రాబోయే ఆర్థిక సంవత్సరం నుంచి అలా కుదరదు. ఏప్రిల్ 1వ తేదీ తర్వాత కొత్త మిగతా 2లో..

# ఇరాన్‌కు వరుస ఎదురు దెబ్బలు

**ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్ హతం**

- ప్రకటించిన ఇజ్రాయిల్ రక్షణమంత్రి
- హర్మూజ్ జలసంధి వద్ద భారీ సైనిక చర్య
- 5వేల పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబుల ప్రయోగం
- అమెరికా తీరుపై మండిపడుతున్న ఇరాన్



టెహ్రాన్,మార్చి18(ప్రజాజ్యోతి): సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనే మరణం తర్వాత ఇరాన్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. టెహ్రాన్‌పై రాత్రికి రాత్రి జరిపిన దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ మృతి చెందినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ బుధవారంనాడు ప్రకటించారు. ఇరాన్ సీనియర్ అధికారులు ఎవరినైనా సరే ఎలాంటి అదనపు అనుమతులు అవసరం లేకుండా మట్టుబెట్టాలని మిలిటరీకి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహు స్వేచ్ఛనిచ్చినట్టు ఆయన తెలిపారు. అయితే ఇస్మయిల్ ఖతీబ్ మృతి వార్తలను ఇరాన్ ఇంకా ధ్రువీకరించలేదు. కాగా, ఇస్మయిల్ ఖతీబ్ మృతికి ఒక రోజు ముందే ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ మిగతా 2లో..

# గవర్నర్ ప్రసంగం.. దార్శనికతకు అద్దం

- తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం
- చేసిందీ.. చేయబోయేది స్పష్టంచేశాం
- సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం
- గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కేసీఆర్
- ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు
- కేసీఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి
- జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా?
- గవర్నర్ ధన్యవాద తీర్మానానికి సీఎం సమాధానం



హైదరాబాద్,మార్చి18(ప్రజాజ్యోతి): గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు మిగతా 2లో..

## మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

- డీపీఆర్ లేదు.. ప్రణాళిక లేకుండా ఎలా
- మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం
- పేదల ఇళ్లు కూల్చివేత దారుణం
- బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత
- అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కేటీఆర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ వాకౌట్



హైదరాబాద్,మార్చి18(ప్రజాజ్యోతి): మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన మిగతా 2లో..

## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

- రాజ్యసభ ఓ ఓపెన్ యూనివర్సిటీ
- సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం
- రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యుల వీడ్కోలులో మోదీ
- మాతో ప్రేమాయణం.. మోడీతో అనుబంధం
- దేవేగౌడపై మల్లికార్జున్ ఖర్గే ఛతురోక్తులు



న్యూఢిల్లీ,మార్చి18(ప్రజాజ్యోతి): రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు. రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ మిగతా 2లో..

## రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్

- మక్కలు మార్కెట్లోకి వచ్చిన కొనుగోళ్లు ఏవీ?
- ప్రభుత్వ తీరుతో రైతులకు తీవ్రనష్టం
- గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- వెంటనే మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్

హైదరాబాద్,మార్చి18(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్సీ శ్రవణ్, ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. మార్కెట్లకు పోటెత్తిన మక్కలను కొనుగోలు చేయకపోవడంతో రైతన్నకు తిప్పలు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. మొక్కజొన్నలతో గన్‌పార్క్‌లో నినాదాలు చేసిన గులాబీ పార్టీ నేతలు.. అక్కడి నుంచి కాలినడకన అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి వేయొద్దని, పంట మార్పిడి మిగతా 2లో..

# రాష్ట్రం సిగలో మరో మణిహారం

- 2న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట
- నేడుప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల
- వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాల స్టాల్స్
- ఈనెల 22వరకు కొనసాగనున్న రైతు ఉత్సవం



హైదరాబాద్,మార్చి18(ప్రజాజ్యోతి): రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈనెల 22న ఘనంగా ప్రారంభం కానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సచివాలయంలో మిగతా 2లో..

## గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పిస్తారా?

**మండిపడ్డ బిజెపి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

హైదరాబాద్ ,మార్చి18(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పించిందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గవర్నర్ ప్రసంగం హామీల ఎగవేత డిక్లరేషన్‌గా ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత డబ్బా కొట్టుకుంది తప్పితే.. అభివృద్ధికి సంబంధించిన మిగతా 2లో..

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

- నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్
- 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,మార్చి18(ప్రజాజ్యోతి): మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. మిగతా 2లో..



# వనపర్తి పట్టణ తాగునీటి సరఫరాపై ఎమ్మెల్యే సమీక్ష

- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- వారం రోజుల్లో సమస్యలు పరిష్కారించాలని ఆదేశం

వనపర్తి ప్రతినిధి, మార్చి 18 (ప్రజాజ్యోతి): వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని తాగునీటి సరఫరాపై ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరాకు సంబంధించిన పలు అంశాలపై అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు. రామన్‌పాడు, ఎర్రగట్టు, కానాయపల్లి, గుంపుగట్టు ప్రాంతాల నుంచి జరుగుతున్న నీటి సరఫరాపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే, పలుచోట్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రామన్‌పాడు, మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ సంబంధిత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఈ తిరుపతయ్యకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మున్సిపాలిటీలో తాగునీటి సరఫరాకు



నియమించిన 74 మంది సిబ్బంది ఇతర పనుల్లో నిమగ్నమై ఉన్నారని గమనించిన ఎమ్మెల్యే, వారిని వెంటనే తాగునీటి సరఫరా పనులకే వినియోగించాలని సూచించారు. వాటర్ లైన్మెన్‌లతో మాట్లాడిన ఎమ్మెల్యే, కాలనీల్లో నల్లాలకు ఆఫ్-ఆన్ నియంత్రణ లేకపోవడంతో నీటి వృథా జరుగుతున్నట్లు తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో సుమారు 200 బోర్లు ఉన్నప్పటికీ కొన్నింటిలో మోటర్లు లేకపోవడంతో అవి వినియోగంలో లేవని పేర్కొని, అన్ని బోర్లను ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. బుగ్గపల్లి తండా, గుంపుగట్టు ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. మున్సిపాలిటీలో అవసరమైన మానవ వనరులు పెంచుకుని, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని అన్నారు. అధికారులు రోజువారీ నివేదికలను మున్సిపల్ చైర్మన్‌కు సమర్పించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నమోదు చేసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. వారం రోజుల్లో తాగునీటి సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల సందర్భంగా గద్వాలలో ఎస్పీ తనిఖీ-కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

గద్వాల మార్చి18(ప్రజా జ్యోతి ప్రతినిధి): పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న సందర్భంగా జోగుళాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని సరస్వతి టాలెంట్ హై స్కూల్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు స్వయంగా సందర్శించి,అక్కడి ఏర్పాట్లు,భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించారు.ఈ





సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఎస్పీ తనిఖీ చేసి,పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి.ఎన్.ఎస్ సెక్షన్‌ను కచ్చితంగా అమలు చేయాలని,అనవసరంగా గుమిగూడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల భద్రతకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రతి కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణతో పాటు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గద్వాల సర్కిల్ ఆఫీసర్ టంగుటూరి శ్రీను,గద్వాల పట్టణ ఎస్సై-2 సతీష్ కుమార్ రెడ్డి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వనపర్తిలో పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ ఆదర్శ్ సురభి తనిఖీ

వనపర్తి ప్రతినిధి, మార్చి 18 (ప్రజాజ్యోతి): జిల్లాలో పదో తరగతి (ఎస్సెస్సీ) పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం వనపర్తి



పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్సెస్సీ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించి, విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం, మొత్తం 242 మంది విద్యార్థులకు గాను హిందీ పరీక్షకు అందరూ హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్ష కేంద్రంలో ఎటువంటి మొబైల్ ఫోన్లను అనుమతించరాదని స్పష్టం చేశారు. విద్యార్థుల తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలని, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసీల్దార్ రమేష్ రెడ్డి, పరీక్ష కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు

సంప్రదాయాల సంరక్షణతో అభివృద్ధి సాధిద్దాం

గద్వాల మార్చి 18(ప్రజా జ్యోతి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు'శ్రీ పరాభవ'నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఉగాది మన వారసత్వపు పండుగ అని పేర్కొంటూ, పండుగలు,ఆచార వ్యవహారాలు,సంస్కృతి,సాంప్రదాయాలు,కళలు జాతిని సజీవంగా నిలుపుతాయని అన్నారు.వ్యవసాయ సంవత్సరారంభంగా



భావించే ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలు చేకూర్చాలని మంత్రి ఆకాంక్షించారు.సమృద్ధిగా పంటలు పండుతూ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రకృతితో మమేకమై వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం,ప్రేమాభిమానాలతో సబ్బండ వర్ణాలందరూ పాల్గొనే గొప్ప పండుగగా ఉగాదిని అభివర్ణించారు.ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు.రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు.వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు,వృత్తులు బలపడి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠమైందని పేర్కొన్నారు.జీవితం కష్టసుఖాల సమ్మేళనమని, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరిగానే జీవితంలోని అనుభవాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలని సూచించారు.'శ్రీ పరాభవ'నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు దేశం మరింత అభివృద్ధి సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

## గూడెంలో పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

-పశువుల ఆరోగ్య రక్షణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు

చిన్నంబావి, మార్చి 18 (ప్రజా జ్యోతి) చిన్నంబావి మండలం, గూడెం గ్రామంలో ఉచిత గాలికూంటూ వ్యాధినివారణ టీకాల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం



మార్చి 10 నుంచి ఏప్రిల్ 9 వరకు కొనసాగుతుందని పశువైద్య సిబ్బంది తెలిపారు.గ్రామాల్లో రెండు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రతి పశువుకు ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. గాలికుంటు వ్యాధి నివారణకు ఏటా రెండుసార్లు, ప్రతి ఆరు నెలలకు ఒకసారి టీకాలు వేయించడం తప్పనిసరి అని సూచించారు.వ్యాధి లక్షణాలు గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో శరీర ఉష్ణోగ్రత 104°F నుంచి 106°F వరకు పెరిగి, నోటి నుంచి చొంగ కారడం, కాళ్లలో పుండ్లు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీంతో పశువులు మేత మేయలేక, నడవలేక నీరసిస్తాయి. పాడి పశువుల్లో పాల దిగుబడి గణనీయంగా తగ్గుతుంది.జాగ్రత్తలు తప్పనిసరి వ్యాధి సోకిన పశువులను వేరుచేసి, పుండ్లను పొటాషియం ఫార్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరచాలని, నోటి పుండ్లపై బోరో గ్లిజరిన్ రాయాలని సూచించారు. వెంటనే సమీప పశువైద్యుడిని సంప్రదించాలని తెలిపారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పశువులకు తగిన నీరు, మేత అందించాలని, పాకాలను పరిశుభ్రంగా ఉంచాలని రైతులకు సూచించారు.రైతులకు అవగాహన గాలికుంటు వ్యాధి సోకిన పశువుల పాలను మనుషులు లేదా దూడలు త్రాగితే ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని హెచ్చరించారు. అందువల్ల ముందుగానే టీకాలు వేయించుకోవడం ద్వారా వ్యాధిని నివారించుకోవాలని పశువైద్య సిబ్బంది రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ గంగరాజు, ఓఎస్ రాజు, జీఎం మద్దిలేటి, జీఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ కానుకను అందించిన మాజీ కౌన్సిలర్ మేకల శిరీష యాదవ్

కొల్లాపూర్ మార్చి 18 ప్రజా జ్యోతి కొల్లాపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం కానుకగా అందించే రంజాన్ తోఫా కానుకను రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారి ఆదేశానుసారంతో మాజీ 12వ. వార్డు కౌన్సిలర్ మేకల శిరీష యాదవ్ గారు మరియు, 12వ. వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేకల కిషోర్ యాదవ్ ఇంటింటికి తిరుగుతూ ముస్లిం సోదరులకు రంజాన్ పండగ సందర్భంగా ప్రభుత్వం అందించిన కానుకను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ రంజాన్ పండుగ వేళ ప్రతి ముస్లిం ఇంట్లో ఆనందాల వెల్లువ కలగాలని అందరూ కూడా ఆర్థికంగా ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కోరుకుంటూ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అందరూ కూడా ఆత్మీయతతో జరపాలని కోరుతూ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మేకల నాగరాజు,మేకల రమేష్ యాదవ్.మోహన్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.



# చుక్కాయిపల్లి మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి కొరకు 6.50 కోట్ల రూపాయలను మంజూరు

మంత్రి జూపల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామ ప్రజలు

కొల్లాపూర్ మార్చి 18 ప్రజా జ్యోతి కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా చుక్కాయిపల్లి మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి గ్రామ ప్రజల వినతి మేరకు టూరిజం శాఖ నుండి 6.50 {ఆరు కోట్ల యాభై లక్షల} రూపాయల మంజూరు చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు గారి నిర్ణయాన్ని హర్షిస్తూ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు మంత్రి జూపల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.
అనంతరం
అభివృద్ధిలో వెనకబడిన గ్రామం మాది అని మంత్రికి వివరించగా మంత్రి జూపల్లి కృష్ణారావు గారి చొరవతో మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి ద్వారా కొత్త పుంతలు తొక్కుతుందని గ్రామ



ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చుక్కాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మంత్రి జూపల్లి అనుచరులు,యువకులు,మరియు గ్రామ పెద్దలు తదితరులున్నారు.

# ఘనంగా ముగిసిన అన్నాసాగర్‌లో పోతురాజు స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 18 (ప్రజా జ్యోతి)

దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామంలో మూడు రోజులపాటు జరిగిన పోతురాజు స్వామి విగ్రహం, శివలింగం , నంది , రెండు బొడ్రాయి లు నూతన ప్రతిష్ఠాపన ఆలయాల ప్రారంభం మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ముగిశాయి.
మహోత్సవాల్లో భాగంగా చండీ యాగం, జలాధివాసం, ధాన్యాధివాసం వంటి పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. గ్రామ దంపతులు యుగముగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ సిద్ధలింగ మహాస్వామి మహాతపస్వి భక్తులకు ఆధ్యాత్మిక ఉపదేశం అందించి స్వామివారి మహిమను వివరించారు.
గుడి నిర్మాణ కర్త అనంతయ్య గౌడ్ గారిని మరియు వారి కుటుంబ సభ్యులను సన్మానించి అభినందించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, స్వామివారి ప్రసాదాలను అందించారు. మూడు





రోజులపాటు జరిగిన ఈ మహోత్సవాలు అన్నాసాగర్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి.
"భక్తి, ఐక్యతతో నిర్వహించిన ఈ మహోత్సవాలు గ్రామానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చాయి" అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నారాయణపేట వాసులు, కౌన్సిలర్ బండి రాజేశ్వరి కుటుంబ సభ్యులు శివరాం రెడ్డి, వారి మిత్రులు, శ్రీనివాసులు, వాటర్ షెడ్ మాజీ చైర్మన్, జయప్రకాష్ రెడ్డి మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, అలాగే అన్నాసాగర్ గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 18(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో పదో తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల, ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి,పరీక్షల నిర్వహణ తీరును పరిశీలిం





చారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించిన కలెక్టర్,పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు, మౌలిక వసతులను కూడా పరిశీలించారు.పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని స్పష్టం చేశారు.ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రంలో క్లాక్ రూమ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రశ్నపత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తోనే కేంద్రాలకు తరలించి,పరీక్ష అనంతరం పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలని ఆదేశించారు.విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని,వేసవి తీవ్రత దృష్ట్యా అస్వస్థతకు గురైన విద్యార్థులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ఓఆర్ఎస్,అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ ఉషారాణి,శివశంకర్ ప్రసాద్,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

-లైంగిక వేధింపులకు పాక్సో చట్టం అడ్డుకట్ట
-డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య

నాగర్ కర్నూల్ : మార్చ్ 18 ప్రజా జ్యోతి రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం నాగర్ కర్నూల్ జిల్లా న్యాయసేవ





అధికార సంస్థ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం గురించి అవగాహన కల్పించడానికి లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రిసం హై స్కూల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ రామ్ ఆర్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన బాలల హక్కుల గురించి వివరిస్తూ బాల బాలికలందరూ తప్పనిసరిగా పాఠశాలకు వచ్చి చదువుకోవాలి ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని ఫోన్లో వచ్చిన మెసేజ్ లకు గాని వీడియోలను ఇతరులకు ఫార్వర్డ్ చేయడం వాటికి రిప్లై ఇవ్వడం చేయరాదని,విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత స్థితిని పొందాలన్నారు.ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు ఫోక్సో చట్టం అడ్డుకట్ట వేస్తుందని అమ్మాయిలు తమకు ఏ విధమైన సమస్యలున్నా షీ టీం కు గాని,చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు గాని సమాచారం ఇవ్వాలని,ఉచిత న్యాయ సహాయం కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాజీపేటలో దారుణ హత్య..

**కడిపికొండ రాజీవ్ గృహకల్పలో ఘటన**

**భార్య, మామను కొట్టి చంపి అల్లుడు పరార్..**





మృతురాలు రాజశ్రీ



మృతుడు రాజ శేఖర్

**కాజీపేట మార్చి 18 (ప్రజా జ్యోతి) :** కాజీపేట మండలం లోని కడిపికొండ, రాజీవ్ గృహకల్పలో బుధవారం తెల్లవారు జామున రెండు దారుణ హత్యలు జరిగిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం: రాజీవ్ గృహకల్పలో గత కాలంగా రాజశేఖర్ నివాస ముంటున్నారు. రాజశేఖర్ కూతురు రాజశ్రీ వివాహం సంగెం మండలం చింతలపల్లి చెందిన పోక్కుల ప్రవీణ్ 2023లో వివాహం జరిగింది. పోక్కుల ప్రవీణ్- రాజశ్రీ దంపతులకు ఇద్దరు సంతానం, ఒక బాబు, పాప ఉన్నారు. ఈ దంపతులు పిల్లలతో కలిసి హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. ఈ దంపతులు వీరి ఆరు నెలల పాపకు అన్న ప్రసాదం చేసేందుకు రెండు రోజుల క్రితం రాజశ్రీ తల్లి గారి ఇంటికి రాజీవ్ గృహకల్ప కు వచ్చారు. మామ రాజశేఖర్ తో సహా కుటుంబ సభ్యు లందరూ కలిసి ప్రవీణ్- రాజశ్రీల పాపకు మంగళ వారం అన్న ప్రసారం చేశారు. రాజీవ్ గృహకల్ప ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య రాత్రి ఏం జరిగిందో తెలియదు. బుధవారం తెల్లవారు జామున నిందితుడు పోక్కుల ప్రవీణ్ తన భార్య, మామను మొదట సుత్తితో తలపై కొట్టి హత్య చేశాడు. ఆ తర్వాత మృతులపై డీజిల్ పోసి అంటించి, బయటికి ఏమీ జరగ లేదన్నట్లు వ్యవహ రించాడని స్థానికులు తెలిపారు. స్థానికులు గట్టిగా నిలదీయడంతో తానే వారిని చంపానని ఒప్పుకొని సంఘటన స్థలానికి చేరుకున్న మడికొండ పోలీసులు ప్రాంతాన్ని పరిశీలించి, మృతులను ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తును చేపడుతున్నారు.

**అల్లుడే కారణమా..? :** కుటుంబ కలహాల నేపథ్యంలో అల్లుడే ఈ దారుణానికి ఒడిగట్టి ఉండవచ్చని అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. సుత్తితో మామను, భార్యను హత్య చేసిన అనంతరం, దానిని అగ్ని ప్రమాదంగా చిత్రీకరించేందుకు నిందితుడు పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు తెలుస్తోంది. సీఐ కిషన్ ఆధ్వర్యంలో పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. క్లూస్ టీం సభ్యులు సంఘటనా స్థలంలో కీలక ఆధారాలను సేకరించినట్లు విశ్వసనీయ సమాచారం.

## బోర్‌వెల్ మరమ్మతులు చేయించిన కౌన్సిలర్ శ్యామల బాబురావు



**పరకాల, మార్చి 18, (ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణంలోని 2వ వార్డు పరిధిలోని ఎస్సీ కాలనీలో పలు ప్రాంతాల్లో బోర్‌వెల్‌ల మరమ్మతులను మున్సిపల్ సిబ్బందితో కలిసి కౌన్సిలర్ బొచ్చు శ్యామల బాబురావు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా దళితవాడ స్కూల్, ఒంటేరు వాడ, దళిత స్మశాన వాటిక, గౌడ సంఘం పరిధి, ముచ్చర్ల వాడ ప్రాంతాల్లోని బోర్‌వెల్‌లు మరమ్మతు చేసి ప్రజలకు నీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చారు. స్థానికుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కౌన్సిలర్ తెలిపారు. నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్థానికులు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలి

**బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మహాదేవపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోలేదని,ఆసరా పెన్షన్ల పెంపు, రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం,జాబ్ క్యాలెండర్, నిరుద్యోగభృతి, విద్యార్థులకు స్కూటీ, వంటగ్యాస్ సబ్సిడీ, వంటి పలు రకాల హామీలను ఎన్నికలలో ప్రజలకు ఇచ్చి, గద్దె నెక్కి,ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాయ మాటలు చెప్తూ ప్రజలను మోసం చేస్తున్నారని,రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరుతూ,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్ కుమార్, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, కొక్కు రాకేష్, బల్ల సంపత్, హరీష్ చంటి, రాకేష్ పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్



**నర్సంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణం 3వ వార్డు పరిధిలోని స్వయంకృషి (ఎస్ ఎల్ ఎఫ్) మహిళా సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు మహిళా సాధికారత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ.మహిళా సాధికారత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన స్వయంకృషి (ఎస్ ఎల్ ఎఫ్ )మహిళా సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన 'ఇందిరా మహిళా శక్తి' వంటి పథకాలపై మరియు వడ్డీ లేని రుణాల గురించి వివరించారు.మహిళలు ఆర్థికంగా ఎదగాలని,పొదుపుతో పాటు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని ,మహిళా సంఘాలను బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఎస్ ఎల్ ఎఫ్ మహిళా సంఘ సభ్యుల కోరిక మేరకు వారు అడిగిన మహిళా బిల్డింగ్ ను అతి త్వరలోనే శాసనసభ్యులు మాధవ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు.అనంతరం సంఘం సభ్యులు మున్సిపల్ చైర్మన్‌ను,కౌన్సిలర్లను శాలువాతో ఘనంగా సత్కరించి, ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ముత్తినేని వెంకన్న,4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్,ఎస్ ఎల్ ఎఫ్ మహిళా సంఘ సభ్యులు,3వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## యాసంగి ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు ఉండొద్దు

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 18, (ప్రజా జ్యోతి):** యాసంగి వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులు ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో యాసంగి వరి ధాన్యం సేకరణపై వ్యవ సాయ శాఖ. సివిల్ సప్లై మార్కెటింగ్ శాఖ ఆధ్వ ర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రైతులు యాసంగి వరి ధాన్యాన్ని విక్రయించే నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో ధాన్య ము డబ్బులను చెల్లించే విధంగా చర్యలు చేపట్టా లని పేర్కొన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో గన్నీ సంచులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.



గ్రామ సమాఖ్య సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నేరుగా మిల్లర్ల వద్దకు గాని ఎఫ్ సి ఐ కొనుగోలు కేంద్రం వద్ద గాని సకాలంలో డంపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సొసైటీ గ్రామ సెక్రెటరీ, సెంటర్ ఇన్చార్జిలు, నోడల్ ఆఫీసర్, స్పెషల్ ఆఫీసర్ సమన్వయంతో పనిచేసి సరియైన రీతిలో రైతుల వద్ద వివరాలు సేకరించి ఆయా రైతులు ధాన్యాన్ని ఎక్కడికి తరలించాలో టోకెన్ పద్ధతి ద్వారా ముందుగానే తెలియజేయాలని అన్నారు. రైతుల ఆధార్ నెంబర్ ఆధారంగా ధాన్యం వివరాలు, వెహికల్ నెంబర్, సాగు చేసిన విస్తీర్ణం అమ్మకానికి వచ్చిన ధాన్యం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సక్రమంగా నమోదు చేయడం ద్వారా రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం విక్రయించడం జరుగుతుందని ఆమె తెలిపారు మిల్లర్లకు పోయే ధాన్యం తిరిగి పంపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా హమాలీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా మొత్తంలో హమాలీలకు రేటును నిర్ధారించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణలో సంబంధిత శాఖలు సమన్వయంతో ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, ఇతర శాఖల అధికారులు, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి







**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హసన్ పర్తి, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** మహిళలు ఆర్థి కంగా అభివృద్ధి చెందితే కుటుంబంతో పాటు గ్రామాభివృద్ధి కూడా సాధ్యమవుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు. హసన్ పర్తి సంస్కృతి విహార్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మహిళలు గత ఇరవై సంవత్సరాలతో పోల్చితే ప్రస్తుతం ఆర్థికంగా ఎంతో పురోగతి సాధిస్తున్నారని తెలిపారు. కాకతీయ మహిళా సమాఖ్యలో లక్ష పదహారు వేల ఐదు వందల డెబ్బై ఆరు మంది సభ్యులు ఉండటం, బ్యాంకు అనుబంధ రుణాల రూపంలో నాలుగు వందల అరవై కోట్లు పొందడం ప్రశంసనీయమని అన్నారు.గ్రామ సమాఖ్యల ద్వారా జిల్లాలోని పన్నెండు మండలాల్లో పన్నెండు బస్సులను కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు, ఇంధన నిల్వ కేం ద్రాలు, సౌర విద్యుత్ కేంద్రాల నిర్వహణ వంటి కార్యక్రమాలను మహిళలే విజయవంతంగా నిర్వహిస్తున్నారని వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాల వల్ల మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవుతున్నాయని తెలిపారు. బస్సుల నిర్వహణ ద్వారా ఒక్కో సంఘానికి నెలకు సుమారు డెబ్బై వేల రూపాయల వరకు ఆదాయం లభించడం ఆనందదాయకమని చెప్పారు.ఇతర రాష్ట్రాల్లో కూడా గ్రామ సమాఖ్యలకు శిక్షణ అందిస్తున్న మహిళల కృషిని ఆయన అభినందించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు ఇతరులపై ఆధారపడకుండా జీవనం సాగించగలవని పేర్కొన్నారు. సంఘాల్లో లేని మహిళలను కూడా చేర్చడం ద్వారా వారి జీవన విధానంలో మార్పు తీసుకురావచ్చని సూచించారు. మహిళా సంఘాలు కుటుంబ అవసరాలతో పాటు ఆర్థిక పరిస్థితుల మెరుగుదలకు తోడ్పడుతున్నాయని కొనియాడారు. గతంలో మహిళలు పురుషులపై ఆధారపడి జీవించేవారని, ప్రస్తుతం సంఘాల ద్వారా రుణాలు పొందుతూ స్వయం సమృద్ధిని సాధిస్తున్నారని తెలిపారు.గ్రామస్థాయిలో ఉపాధి అవకాశాలు పెరగడం సంతోషకరమని, నైపుణ్యానికి అనుగుణంగా వృత్తులను ఎంచుకుని పెట్టుబడులు పెట్టాలని సూచించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని మహిళలకు సూచించారు.ఈ సందర్భంగా సంస్కృతి విహార్‌లో నిర్మాణంలో ఉన్న కాకతీయ మహిళా జిల్లా సమాఖ్య భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, తహసిల్దార్ కిరణ్ కుమార్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుమలత, కార్యదర్శి సుజాత, గ్రామ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.


## చిన్నారికి అండగా నిలిచిన ఇనగాల



**పరకాల, మార్చి 18, (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణానికి చెందిన బొచ్చు శరత్-చైతన్య దంపతుల ఆరు నెలల చిన్నారి ఋత్వికకు గుండె సమస్య తలెత్తడంతో అత్యవస రంగా శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. భారీ ఖర్చును భరించలేని పరిస్థితిలో ఉన్న కుటుంబం హనుమ కొండ డీసీసీ అధ్యక్షుడు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని ఆశ్రయించింది. వెంటనే స్పందించిన ఆయన, అపోలో ఫౌండేషన్ 'హృదాన్' ప్రోగ్రామ్ ద్వారా ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని అపోలో ఆసుపత్రిలో చిన్నారికి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించారు. ప్రస్తుతం చిన్నారి కోలుకుంటోందని వైద్యులు తెలిపారు. తమ బిడ్డకు ప్రాణం పోశారని తల్లిదండ్రులు ఇనుగాలకు, ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు భరోసా దరఖాస్తులకు 25 మార్చి గడువు

- రైతు మహోత్సవానికి పరకాల నుంచి బస్సు సదుపాయం
- మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్



**పరకాల, మార్చి 18, (ప్రజా జ్యోతి) :** రైతు పెట్టుబడి సహాయం కింద తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా యాసంగి 2025-26కు కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోమరాతి శ్రీనివాస్ సూచించారు. ఫిబ్రవరి 28 వరకు పాస్‌బుక్ పొందిన వారు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ఈ దరఖాస్తులకు చివరి తేదీ మార్చి 25, 2026గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తు కోసం పట్టాదారు పాస్‌బుక్ నకలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌బుక్ మొదటి పేజీ లేదా రద్దు చేసిన చెక్కు, మొబైల్ నంబర్ సమర్పిం చాల్సి ఉంటుందని వివరించారు. ఇదిలా ఉండగా తెలం గాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో మార్చి 19 నుంచి 22 వరకు సిద్ధిపేట జిల్లా నర్మెట్ట మండలం నర్మెట్ట గ్రామంలో రైతు మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆధునిక వ్యవసాయం, డ్రోన్ సాంకేతికత, ప్రకృతి వ్యవసాయం, ఆయిల్ పామ్ సాగు వంటి అంశాలపై ప్రదర్శనలు, శాస్త్రవేత్తలతో ప్రత్యక్ష సంభాషణకు అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.పరకాల మండలం నుంచి మార్చి 19, 21 తేదీల్లో వ్యవసాయ మార్కెట్ నుంచి, మార్చి 22న రైతు వేదిక క్లస్టర్ల నుంచి బస్సు సదుపాయం కల్పించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

## జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన జిల్లా కలెక్టర్

- పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న అధికారులు సిబ్బంది విధుల్లో బాధ్యతగా ఉండాలి
- ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవలు మెరుగుపడాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, దేవరుప్పుల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, హాజరు వివరాలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రశ్నపత్రాల పంపిణీ విధానం, పర్యవేక్షణ ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో ప్రశ్నపత్రాల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా సరిచూసుకోవాలని సూచించారు. పరీక్ష తరగతి గదుల్లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వైద్య సదుపాయాలు సరిగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న అధికారులకు, సిబ్బందికి విధుల్లో బాధ్యతగా ఉండాలని తెలిపారు. అదే విధంగా దేవరుప్పుల మండల కేంద్ర పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఔషధాల నిల్వలు, వైద్యులు, నర్సుల హాజరు రిజిస్టర్, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. వైద్య సిబ్బంది అందరూ అందుబాటులో ఉన్నారా, టీకాలు సరిగా వేస్తున్నారా, రోగులకు సరైన చికిత్స అందిస్తున్నారా? వంటి విషయాలపై ఆరా తీశారు. ఈ క్రమంలో రోగులకు సమయానికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణీలు, శిశువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, తాగునీరు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు, అవసరమైన అన్ని మందులు నిల్వలో ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవలు మెరుగుపడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది తమ విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు.

### ఖమ్మం ప్రెస్‌క్లబ్‌ను

# రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతా

– అంతోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు

– భారతదేశపు తొలి సంపాదకులు, విలేకరుల చిత్రపటాల ఆవిష్కరణ






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భారతదేశపు తొలి సంపాదకులు, విలేకరుల చిత్రపటాల ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా జరిగింది.టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్ 2843) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రాంగణం జర్నలిస్టుల గౌరవానికి ప్రతీకగా నిలిచింది.చిత్రపటాల ఆవిష్కరణ అనంతరం నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర అపారమని,ప్రజాస్వామ్య పరిరక్షణలో విలేకరులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. తొలి తరం జర్నలిస్టులు ఎటువంటి ప్రయోజనాలు ఆశించకుండా సమాజ హితం కోసం పనిచేసిన త్యాగధనులని కొనియాడారు.జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లు వారి హక్కులేనని, వాటి పరిష్కారానికి తాను కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ, అంతోటి శ్రీనివాస్ నాయకత్వంలో ప్రెస్ క్లబ్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, యూనియన్‌లను సమన్వయం చేస్తూ ప్రెస్ క్లబ్ ప్రతిష్టను పెంచుతున్న తీరు అభినందనీయం అని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ, ప్రెస్ క్లబ్ వార్షికోత్సవం, మహిళా దినోత్సవ కార్యక్రమాలు వంటి పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రెస్ క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఖమ్మం ప్రెస్ క్లబ్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మోడల్ ప్రెస్ క్లబ్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. తాను ప్రెస్ క్లబ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత, అత్యంత ఘనంగా ప్రెస్ క్లబ్ 24 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించామని,సీనియర్ పాత్రికేయులు మోత్కూరి వెంకటేశ్వర్లును స్మరించుకున్నామని, మొక్కలు నాటే కార్యక్రమం, మహిళా జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం, ఈ రోజు ప్రఖ్యాత జర్నలిస్టుల చిత్రపటాలతో ప్రెస్ క్లబ్ కు వన్నె తెచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జె.ఎఫ్.హెచ్ 2843 జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్,టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్త,కుంభం రవికుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి, టీబీజేఏ నగర అధ్యక్షుడు వి.ఆర్.ఎమ్.వెంకట్, కప్పల మధు, మొగిలి నాగేశ్వరరావు, నల్లా రాకేష్,వెలిగొండ వెంకట్, ఓరుగంటి కిరణ్, షేక్ మీరా, ఎర్ర రాజేంద్రప్రసాద్, చల్లగొండ సతీష్,కందరబోయిన నాగకృష్ణ, పాగ యోనా, వేములకొండ రమేష్,మామిడాల వీరబాబు, యేలిశెట్టి రామకృష్ణ, గరిపెల్లి మహేష్,పోయిలబోయిన శ్రీను,వంగ పవన్ గౌడ్, లింగాల రామ్మూర్తి గౌడ్,మద్దెల చెన్నప్ప,చిన్నంశెట్టి రాంబాబు,తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

### పులిగుండాల ప్రాజెక్టు

# నీటి విడుదలకు మంత్రి తుమ్మల ఆదేశం

– పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన – తక్షణ స్పందనతో రంగంలోకి దిగిన మంత్రి

– రెవెన్యూ--ఫారెస్ట్, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో అడ్డంకుల నివారణకు ఆదేశాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసిన మంత్రి పెనుబల్లి మండలంలోని పులిగుండాల ప్రాజెక్టు పరిధిలోని బ్రహ్మలకుంట గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయన్న రైతుల ఆవేదనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన మంత్రి, ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి సుమారు 1000 ఎకరాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు మంత్రి తుమ్మల ప్రాజెక్టు పరిస్థితులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నీటి విడుదలలో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను గుర్తించి, రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల సమన్వయంతో వాటిని అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీ.ఎఫ్.ఓ సిద్ధార్థతో మంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సాగునీటి విడుదలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని, రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే నీటిపారుదల శాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తూ, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి నీటి విడుదలను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పరిస్థితి అత్యవసరంగా ఉన్నందున ఫీల్డ్ స్థాయిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతుల పంటలను ఎండిపోకుండా కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి తుమ్మల తెలిపారు.ప్రతి రైతుకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పులిగుండాల ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని వేలాది ఎకరాలకు ప్రాణాధారం లభించనుందని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో అధికారులు వేగంగా స్పందించి నీటి విడుదల ప్రక్రియను ప్రారంభిస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 196 కోట్లతో ఖమ్మం కార్పోరేషన్ బడ్జెట్

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

– ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** 196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అత్యంత ముఖ్యమైన కార్పొరేషన్ ఖమ్మం మాత్రమేనని అన్నారు. 196 కోట్లతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని, ఈ నిధులతో నగరవాసులకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.కార్పొరేషన్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మంచి సంస్కరణలు తీసుకొని వచ్చి చాలా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించి నందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్పొరేషన్ ప్రతి రోజు పని ఉంటుందని, చెత్త సేకరణ, డ్రైయిన్ క్లీన్ చేయడం, స్ట్రీట్ లైట్ నిర్వహణ, నీటి సరఫరా వంటి పనులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుందని అన్నారు.నగరం పరిధిలో ఉన్న స్ట్రీట్ లైట్ మానిటరింగ్ కోసం సెంటర్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు.కార్పొరేషన్ పరిధిలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం కాని పక్షంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి లెటర్ తీసుకొని అర్హులైన ఇతర లబ్ధిదారులకు కేటాయింపులు జరిగేలా ఏఈ హౌసింగ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పురోగతి ఆధారంగా ఎప్పటికప్పుడు బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఏప్రిల్ మొదటి వారం నాటికి ఖమ్మం జిల్లా పరిధిలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి అవుతాయని కలెక్టర్ తెలిపారు.43వ డివిజన్ పరిధిలో చేపట్టిన విధంగా కార్పొరేషన్ వ్యాప్తంగా ఆస్తుల విలువలు మరొక్కసారి పరిశీలించి ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ సూచించారు. నగరంలో ఉన్న భవనాలు, ఇతర నిర్మాణాలను మరొక్కసారి పునః పరిశీలించి వసూలు చేయాల్సిన ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సొంత ఆదాయాలను పెంచుకోవడంపై దృష్టి సారించాలని అన్నారు. నగరంలో డార్క్ ఏరియా గమనించి ఎక్కడ చీకట్లు ఉండకుండా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి దీపాల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు వెంటనే జరిగేలా చూడాలని అన్నారు.విలీన ప్రాంతంలో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన చర్యలు చేపట్టవచ్చని అన్నారు. నీటి కనెక్షన్ ఇతర పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు వాటి మరమ్మత్తుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వివిధ అభివృద్ధి పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు మళ్లీ పూర్వపు స్థితికి రోడ్డును తీసుకువచ్చే బాధ్యత తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న గుంతలను పూడ్చి వేసినందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బైపాస్ రోడ్డు వద్ద ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు పూర్తి చేశామని అన్నారు.నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అధికంగా జరుగుతుందని, దీని వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున సాంకేతికత ఆధారంగా వీటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ ను గుర్తించి జరిమానాలు వెంటనే విధించేలా చూడాలని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అమృత్ పథకం ద్వారా త్రాగునీటి సరఫరా పనులు, ఎస్.టి.పి. నిర్మాణం , ఖమ్మం ఖిల్లాకు రోప్ వే వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని,అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేసేందుకు రెవెన్యూ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. డంప్ యార్డ్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కార్పొరేటర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.బడ్జెట్ 2026-27 అంచనాలను సభకు నగరపాలక సంస్థ పరిపాలన అధికారి సిహెచ్.శ్రీనివాస్ వివరించారు.పన్నుల వనరుల క్రింద 50.43 కోట్లు, పన్నేతర వనరుల ద్వారా 96.94 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ ల ద్వారా 7.90 కోట్లు, మొత్తంగా 104.84 కోట్ల ఆదాయ అంచనా ఉందన్నారు.ఖర్చుల క్రింద చార్జ్ ఖర్చులు 63.44 కోట్లు, నిర్వహణ ఖర్చులు 18.03 కోట్లు, విలీన గ్రామాలు, పబ్లిక్ ఏమిటెన్స్, వార్డ్ బడ్జెట్ క్రింద 16.01 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ లు, రుణాల క్రింద 7.90 కోట్లు, క్యాపిటల్ ప్రాజెక్ట్ ఫండ్స్ క్రింద 91.02 కోట్లు గా అంచనా వేశారు.సాధారణ కౌన్సిల్ సమావేశంలో 4రూ. 74.09 కోట్లకు సంబంధించి 22 అంశాలను కౌన్సిల్ ఆమోదం కొరకు నగరపాలక సంస్థ మేనేజర్ జి. శ్రీనివాసరావు సమర్పించారు. ఇందులో 984 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్ల వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు, 20 మంది డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది వేతనములు మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు ఇద్దరు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గౌరవ వేతనం మంజూరుకు, నలుగురు టెక్నికల్ అసిస్టెంట్స్ వేతనాలు మంజూరుకు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ గౌరవ వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు, ఒక తహసీల్దార్ సేవలు ఔట్ సోర్సింగ్ పద్ధతిపై వినియోగించుకొనుటకు, పారిశుద్ధ్య, మల్టిపర్పస్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున ప్రస్తుత వేతనానికి అదనంగా చెల్లించుటకు, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన ఔట్ సోర్సింగ్ కార్మికుడు మల్లెపాక శివకుమార్ కుటుంబానికి పరిహారం క్రింద 2 లక్షలు చెల్లింపులు ఉన్నాయి.సమావేశంలో కార్పొరేటర్లు తీగల వంతెన నిర్మాణం ద్వారా షాపులు కోల్పోయిన అభ్యర్థులకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ పథకాల శంఖుస్థాపన,ప్రారంభోత్సవాలకు ప్రతిపక్ష కార్పొరేటర్లను పిలవాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న వారి విడతల వారి విచారణ త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. నగరంలో ఇఎస్ఐ ఆసుపత్రి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలని, జిపిఎస్ ద్వారా పన్నుల అసెస్మెంట్ చేయాలని అన్నారు. పబ్లిక్ తాయిలెట్ల నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. సిసి రోడ్ల నిర్మాణం తర్వాత సైడ్ మట్టి పనులు చేయట్లేదని, దీనితో ప్రమాదాలు జరుగుతున్నాయని, సదరు కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయించాలన్నారు. కరంట్ పోల్ వేసేప్పుడు సమాచారం ఇవ్వాలని,సంబంధిత అధికారులు సమన్వయం చేయాలని తెలిపారు. నగరంలో పెయిడ్ పార్కింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. తమ తమ డివిజన్లలో సమస్యలను ఈ సందర్భంగా కార్పొరేటర్లు అధికారుల దృష్టికి తెచ్చారు.త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా,కార్పొరేటర్లు,మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అడవి పంది మాంసం

# విక్రయదారులు ముగ్గురు అరెస్ట్

– అడవి పంది వేటాడిన ఐదుగురిలో ముగ్గురు అరెస్ట్ ఇద్దరి పరారీ



**సత్తుపల్లి మార్చి18(ప్రజా జ్యోతి)** వరి పొలంలో విద్యుత్ వైర్లు అమర్చి అడవిపంది ని వేటాడిన సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెనుబల్లి మండలం తాళ్ల పెంట గ్రామ శివారులో పులిగుండాల ప్రాజెక్ట్ సమీపంలో చోటుచేసుకుంది. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామం శివారులో పులిగుండాలు ఏకో టూరిజం పర్యాటక ప్రాంతంలో ఉన్న అడవి పంది సమీప వరి పొలంలోకి వెళ్ళటంతో వరి పొలం చుట్టూ విద్యుత్ వైర్లు అమర్చి అడవి పంది ని వేటాడిన మాసం విక్రయిస్తుండగా ఐదుగురు వ్యక్తుల్లోనూ మంగళవారం ముగ్గురు ని అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారని ఐదుగురు పై కేసు నమోదు చేసి ముగ్గురుని రిమాండ్కు తరలించనున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.ఈ దాడిలోని వారి వద్ద నుంచి 50. కేజీల అడవి పంది మాంసం రెండు బైకులు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని ముగ్గురిని అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. అడవి జంతువులు వన్యప్రాణులను వేటాడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారు.

# విద్యార్థుల ప్రతిభను సమాజం తప్పక గుర్తిస్తుంది

– అనంతపురం'వేమన ఫౌండేషన్ ప్రశంస పత్రాలను టాలెంట్ విద్యార్థులకు పంపిణీ చేసిన ఎంఈఒ



**సత్తుపల్లి మార్చి18(ప్రజా జ్యోతి)** విద్యార్థుల తమలో అంతర్గతంగా ఉన్న ప్రతిభను ప్రదర్శించి నపుడు, సమాజం తప్పకుండా గుర్తించి ప్రోత్సహిస్తుందని ఇందుకు అనంతపురం జిల్లా నుండి వేమన ఫౌండేషన్ యాభై ప్రశంసా పత్రాలు,మెడల్స్ ను సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్దులకు పంపడమే ఒక ఉదాహరణ అని సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు అన్నారు.బుధవారం పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు అధ్యక్షతన టాలెంట్ స్కూల్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందచేసిన అనంతరం జరిగిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ గత నెలలో జరిగిన 'వేమన పద్య గళార్చన' విశేషాలను మీడియా ద్వారా తెలుసుకున్న అనంతపురం జిల్లా కేంద్రంలోని వేమన ఫౌండేషన్ స్పందించడం అభినందనీయమని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న 'గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వేమన శతకం పై నిర్వహిస్తున్న ప్రయోగాలు సత్ఫలితాలను ఇచ్చాయని అన్నారు. ఉన్నత పాఠశాలలలోని విద్యార్థులతో పాటు ప్రాథమిక పాఠశాలలలొ 2వ తరగతి విద్యార్థులు సైతం వేమన శతకం లోని 100 పద్యాలు నేర్చుకుని చదవడం,రాయడం తో పాటు అవధానాలు చేయడం ద్వారా తమ జ్ఞాపక శక్తికి మెరుగులు దిద్దుకున్నారని చెబుతూ, తాము దశాబ్ద కాలంగా చేస్తున్న మాతృభాష ప్రయోగ ఫలితాలను వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో జరిగే కార్యక్రమానికి తమ పాఠశాల నుండి మూడు వందల యాభై మంది విద్యార్థులు వేమన శతక పద్య గళార్చనలో పాల్గొనేలా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నుండి పులి అరుణ శ్రీనివాసరావు తోపాటు,శంకర్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లు పంపిణీ





**చింతకాని మార్చి 18 ప్రజాజ్యోతి** చింతకాని మండలంలో మండల వ్యవసాయ అధికారి మనస అధ్యక్షతన వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని చింతకాని రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావుహాజరై లబ్దిదారులకు యాంత్రీకరణ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. నాటి వైయస్ ర్ ప్రారంభించిన వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమాన్ని నేటి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని అన్నారు . యాంత్రీకరణ ద్వారా వ్యవసాయ పనులు వేగంగా పూర్తవడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని. చిన్న, సన్నకారు రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని రైతుసోదరులు ఈ అవకాశాని వినియోగించుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ జిల్లా మెంబర్ కొప్పుల గోవిందరావు, ఎఇఓ లు అయేషా, కల్యాణి, తేజ, కార్తీక్, తహియా మరియు లబ్దిదారులు పాల్గొన్నరు

### నాగులవంచ గ్రామంలో

# సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**చింతకాని మార్చి 18ప్రజా జ్యోతి** నాగులవంచ గ్రామంలో లికనకదుర్గమ్మ అమ్మ వారి అలయం దగ్గర నుంచి రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుక చౌదరి ఎంపి ల్యాండ్స్ నుండి నుంచి మంజూరయిన సీసీ రోడ్డు నిర్మాణానికి మత్కేపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు , నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి లు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి శరత్ , వార్డు మెంబర్ లు గురిజాల జయ కుమార్, కంభం సునీత, చెట్టిపోగు నరేష్ , అన్నెపొగు రవి , లిశ్రీ గజగిరి లక్ష్మీనరసింహ స్వామి మరియు కోదండ రామస్వామి ఆలయ కమిటీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు ,గ్రామ కాంగ్రెస్ పార్టి అద్యక్షులు, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం , మాజీ ఎంపిటీసీ లు పాము మరియమ్మ , మునుకుట్ల నాగరత్నం , వంకాయలపాటి సత్యనారాయణ ,పంచాయతీ సెక్రటరి చిరంజీవి లతో పాటు లివివిధ పార్టీల నాయకులు పాము యేసు, అలస్యం బసవయ్య , నారగాని శ్రీనివాసరావు , ఇమ్మడి కాశయ్య, షేక్ సైదులు,నెల్లూరి రమేష్ , వెచ్చ మంగయ్య, కోలేటి పెద్ద బ్రహ్మయ్య, ముత్తినేని వెంకటేశ్వరరావు, మద్ధినేని వెంకటేశ్వరరావు, తొటకూరి వెంకటనరసయ్య , నన్నక నాగెశ్వరావు , చిన్న సైదులు , తన్నీరు నరసింహరావు(చిన్నబ్బాయి), చావ అరుణ్ కుమార్,కంభం శేషయ్య, మదన్ , రౌతు నరేష్, అంబటి సైదేశ్వరరావు , తాత మోహనరావు , అంబాల వెంకన్న , సిరిసాని బాబు , కిలారి చంద్రశేఖర్ , గార్లపాటి కాంతరావు , దేశబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### పాల్వంచ త్రివేణి

# పాఠశాలలో ఘనంగా ఉగాది వేడుకలు

**పాల్వంచ, మార్చి 18, ప్రజాజ్యోతి:** పాల్వంచ పట్టణంలోని త్రివేణి పాఠశాలలో నూతన తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల రంగవల్లులతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. విద్యార్థుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడి తయారీ విధానాన్ని ప్రదర్శించి, అందులోని ఆరు రుచుల ప్రాముఖ్యతను వివరించారు. జీవితంలోని సుఖదుఃఖాలను ఈ రుచులు ఎలా ప్రతిబింబిస్తాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈ. రామ్మూర్తి, కిడ్స్ ఇంచార్జి జి. కవిత, ఉపాధ్యాయులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# క్యాసంపల్లి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది

– బర్ల షెడ్డు భూమి పూజ రైతులకు కిట్ల పంపిణీతో కొత్త దిశ – గ్రామాన్నీ ముందంజలో తీసుకెళ్తున్న గ్రామ సర్పంచ్ అడప శ్యామ్







**కామారెడ్డి రూరల్ మార్చి 18 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని రేకెత్తించాయి. గ్రామాభివృద్ధి, పశుసంవర్ధక రంగ ప్రోత్సాహం, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత అనే నాలుగు ముఖ్య లక్ష్యాలతో చేపట్టిన ఈ కార్యక్రమాలు గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాయి.గ్రామంలోని పశు సంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడానికి బర్ల షెడ్డు నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ అభివృద్ధిపై తమ ఆసక్తిని తెలియజేశారు. పశువుల సంరక్షణకు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ బర్ల షెడ్డు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని సర్పంచ్ అడప శ్యామ్ తెలిపారు.పశువుల సంరక్షణకు శాశ్వత సదుపాయం కల్పించడం ద్వారా పాల ఉత్పత్తి పెరగడంతో పాటు గ్రామ ఆర్థిక వ్యవస్థకు కూడా తోడ్పాటు అందుతుందని ఆయన పేర్కొన్నారు. పశుసంవర్థక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిదని, ఈ రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అదేవిధంగా రైతు వేదికలో నిర్వహించిన మరో ముఖ్య కార్యక్రమంలో భాగంగా మట్టి సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపదామి పథకం కింద చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని భూగర్భ జలాలను పెంచడం, వర్షపు నీటిని భూమిలో నిల్వ చేయడం, భూమి సారాన్ని కాపాడడం లక్ష్యంగా ఉంది. ఈ సందర్భంగా 125 మంది గ్రామ రైతు మహిళలకు మట్టి సేకరణకు అవసరమైన ప్రత్యేక కిట్లను పంపిణీ చేశారు.మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా గ్రామంలో మహిళా సాధికారతకు మరింత బలం చేకూరుతోందని అధికారులు తెలిపారు. మహిళలు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం గ్రామ ప్రగతికి ముఖ్య కారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం వల్ల భూగర్భ జలాల మట్టం పెరిగి, పంట పొలాలకు సమృద్ధిగా నీరు అందే అవకాశాలు మెరుగుపడతాయని, దీని ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. దీర్ఘకాలికంగా వ్యవసాయ రంగానికి ఇది ఎంతో మేలు చేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, ప్రతి అర్హుడికి పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఏఈఓ, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామంలో జరుగుతున్న ఈ అభివృద్ధి చర్యలు భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలను అందిస్తాయని, క్యాసంపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ యూరియా మొబైల్ యాప్ ద్వారా కాకుండా నేరుగా షాప్ లలో దొరికేటట్టు జిల్లా అధికారులతో మాట్లాడడం జరిగింది అతి తొందరలోనే మీకు మీ కోరిక నెరవేరుస్తామని అన్నారు.

# ఇల్లు కాలిన బాధితునికి ఆర్థిక సహాయం

– బీర్కూర్ మండల నాయకుడు మియ్యాపురం శశికాంత్ మానవత్వానికి నిదర్శనం



**బాన్సువాడ ఆర్సి, మార్చ్ 18 (ప్రజా జ్యోతి):** బీర్కూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన మచ్కురి కిష్టయ్య నివాస గృహం ఇటీవల అగ్నికి ఆహుతి కావడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలిసిన వెంటనే బీర్కూర్ మండల నాయకుడు మియ్యాపురం శశికాంత్ స్పందించి, గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. అలాగే మానవత్వ దృక్పథంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారం శ్రీనివాస్ రూ.5,000, ప్రతాప్ రెడ్డి రూ.2,000 చొప్పున సహాయం అందించగా, మొత్తం రూ.12,000 సహాయం బాధిత కుటుంబానికి అందింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిని శంకర్, శ్రీనివాస్ రెడ్డి, కవిత పండరి, సాయిలు, హన్మంత్ రెడ్డి, శ్రీను, రాజు, దోసాయి వెంకన్న, కుమ్మరి చిన్న సాయిలు, గోపాల్ రెడ్డి, కుర్మా మొగలయ్య, మానెవ్వ గంగొండా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక నాయకులు చూపిన ఈ సహాయం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు. అగ్ని ప్రమాదంతో నష్టపోయిన కుటుంబానికి ఇలాంటి సహాయం చేయడం సమాజంలో మానవత్వాన్ని ప్రతిబింబిస్తోందని వారు పేర్కొన్నారు.

## కామారెడ్డి మండలం

# ఇస్రోజీవాడి గ్రామంలో ఇంటి పన్నుల సర్వే సందర్శన



**కామారెడ్డి, మార్చి 18 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఇంటి పన్నుల సర్వే కార్యక్రమాన్ని ఎంపీఓ త్రివేద్ సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న సర్వే పనులను సమీక్షిస్తూ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఇంటి పన్నుల సక్రమ వసూళ్ల కోసం నిర్వహిస్తున్న ఈ సర్వే ఎంతో కీలకమని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి గ్రామ పంచాయతీ సెక్రెటరీ కల్పన, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. వారు ఇంటింటికీ వెళ్లి గృహాల వివరాలను నమోదు చేస్తూ, పన్నుల చెల్లింపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి ఇంటి పన్నులు ముఖ్యమని, ప్రతి ఒక్కరు సమయానికి పన్నులు చెల్లించాలని ప్రజలకు సూచించారు.ఎంపీఓ త్రివేద్ మాట్లాడుతూ, ఇంటి పన్నుల సర్వేను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని, ఎవరూ మిగలకుండా ప్రతి ఇంటిని కవర్ చేయాలని అధికారులకు ఆదేశించారు. పన్నుల ద్వారా గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కూడా పాల్గొని సర్వేకు సహకరించారు. అధికారులు ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## కేసుల విచారణలో

# నాణ్యతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి

– క్యాన్స్‌లో ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలి
– ఎఫ్ఐఆర్ నుండి చార్జ్‌షీట్ వరకు ప్రతి అంశం స్పష్టంగా ఉండాలి – జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర






**కామారెడ్డి ప్రతినిధి మార్చి 18. (ప్రజాజ్యోతి)** జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర స్టేషన్ రైటర్లు, సీఐలు మరియు డీఎస్పీ కార్యాలయాల రైటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కేసుల దర్యాప్తులో స్టేషన్ రైటర్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. వారి పనితీరులో నాణ్యత ఉన్నప్పుడే నేరస్తులకు శిక్షలు పడటంతో పాటు బాధితులకు త్వరితగతిన న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. రైటర్లు కేవలం సమాచారాన్ని నమోదు చేసే వారు మాత్రమే కాకుండా, శాస్త్రీయ ఆధారాలను సమగ్రంగా క్రోడీకరించి కేసును బలోపేతం చేసే ప్రధాన భాగస్వాములని కొనియాడారు.ముఖ్యంగా కేసుల దర్యాప్తు మరియు విచారణలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. దర్యాప్తు పటిష్టంగా ఉంటేనే నేరస్తులకు శిక్షలు పడతాయని, తద్వారా సమాజంలో పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా క్యాన్స్ లో కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్త అవసరమని, తప్పుడు వాంగ్మూలాలు కేసు దిశను ప్రభావితం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి కేసులో సాక్ష్యాధారాలు బలంగా ఉండేలా రైటర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటి నుంచి చార్జ్‌షీట్ దాఖలు చేసే వరకు ప్రతి అంశాన్ని సమగ్రంగా, ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంచే ప్రధాన అంశమని, అందుకోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి మరియు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల రైటర్లు పాల్గొన్నారు.

## మార్చి 31 వరకు

# బ్యాంక్ లింకేజ్, రికవరీలు పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 18. (ప్రజాజ్యోతి)** జిల్లాలో బ్యాంక్ లింకేజ్ రికవరీలపై సమీక్ష సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన ఛాంబర్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ మధుమోహన్, పీడీ మెప్మా, డీఆర్‌డీఓ సురేందర్, అదనపు డీఆర్‌డీఓ శ్రీమతి విజయలక్ష్మి (సెర్ప్), జెడ్ఎం స్త్రీనిధి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో బ్యాంక్ లింకేజ్ పురోగతి, రుణాల మంజూరు, రికవరీల స్థితిగతులపై సమగ్రంగా సమీక్షించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేస్తూ, ఈ నెల మార్చి 31వ తేదీ నాటికి నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా, పెండింగ్‌లో ఉన్న రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించి, వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పని చేసి, జిల్లాలో ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేయాలని తెలిపారు.సంబంధిత అధికారులు లక్ష్య సాధనకు కట్టుబడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో డిఆర్డిఓ సురేందర్ , పిడి మెప్మ , అదనపు డిఆర్డిఓ విజయలక్ష్మి, సేఫ్ జీడియం స్త్రీ నిధి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్గవి విద్యాలయంలో

# ఘనంగా ఉగాది పండుగ సంబరాలు





**మెండోరా:మార్చి/ 18 (ప్రజా జ్యోతి):** మెండోరా మండల కేంద్రంలోని భార్గవి విద్యాలయంలో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.కార్యక్రమం ప్రారంభంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఉగాది ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరణ ఇచ్చారు. ఉగాది పచ్చడి ప్రత్యేకత, దాని వెనుక ఉన్న ఆచారాలు, జీవన తత్త్వం గురించి వివరించారు.విద్యార్థుల పాటలు, నృత్యాలు, కవితా వాచనాలతో అందరిని ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణం పూలతో, రంగవల్లులతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ రాజేందర్ మాట్లాడుతూ, తెలుగు సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడం చాలా అవసరమని, ఇలాంటి పండుగలు వారి సంస్కృతి పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ,విద్యార్థిని -విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజంపేటలో

# రంజాన్ కిట్ల పంపిణీ



**రాజంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం తరపున మంజూరైన ఈద్గా తోఫా (రంజాన్ కిట్లు)లను లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్ జానకి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజంపేట మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు ఎర్ర విక్రాంత్ రెడ్డి, ఎల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గోదావరి నరేందర్ గౌడ్ పాల్గొని లబ్ధిదారులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈ రంజాన్ కానుకలు పండుగ వేళ పేదలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ

– జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 18. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా బిక్నూరు మండలం జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని బుధవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రశాంత వాతావరణం, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు , పరీక్షలకు హాజరైన విద్యార్థుల హాజరు శాతం, తదితర వాటి పై ఆరా తీశారు. ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజు, సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జవహార్ నవోదయకు

# సత్యశోధక్ విద్యార్థిని ఎంపిక



**నిజామాబాద్ రూరల్: మార్చి, 18 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జవహార్ నవోదయ విద్యాలయంలో 2026--27 విద్యాసంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశాల కోసం గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎం. హారిణి ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హారిణిని అభినందిస్తూ, ఆమె కృషి, పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. అనంతరం హారిణిని ప్రత్యేకంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో చదువుకుంటూ తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడమే కాకుండా సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెట్లు నరికే సమయంలో ప్రమాదం

# కాంపౌండర్‌కు తీవ్ర గాయం




**మెండోరా: మార్చి /18 (ప్రజా జ్యోతి)** మెండోరా ప్రభుత్వ ఆసుపత్రిలో కాంపౌండర్‌గా పనిచేస్తున్న ఆడెపు రమేష్‌కు సోమవారం అనూహ్య ప్రమాదం జరిగింది. ఆసుపత్రి పరిసర ప్రాంతంలో చెట్లు నరికే సమయంలో సహాయం చేయడానికి వెళ్లిన రమేష్‌కు ప్రమాదవశాత్తు ఎడమ కాలి క్రింది భాగంలో తీవ్ర గాయం అయ్యింది. గాయం కారణంగా ఎక్కువగా రక్తస్రావం కావడంతో ఆయనను వెంటనే నిర్మల్ రూరల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందించి, మంగళవారం ఉదయం ఆయన కాలికి శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ బిసి సంక్షేమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి నిర్మల్ రూరల్ ఆసుపత్రికి వెళ్లి రమేష్‌ను పరామర్శించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెంట్‌ను కలిసి చికిత్స వివరాలను తెలుసుకున్నారు.

## తిరుమలలో డాక్టర్ సిద్ధిరాములు

# కుటుంబ సమేతంగా వెంకన్న దర్శనం

**రాజంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఇట్టం సిద్ధిరాములు ఉగాది పర్వదినం సందర్భంగా కుటుంబ సమేతంగా తిరుమలకు చేరుకొని శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనం చేసుకున్నారు. బుధవారం తిరుపతికి చేరుకున్న ఆయన, గురువారం తెల్లవారుజామున వెంకన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధిరాములు మాట్లాడుతూ ఉగాది రోజున తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. స్వామివారి ఆశీస్సులు తమ కుటుంబంతో పాటు మండల ప్రజలపై ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు చెప్పారు. అంతేకాకుండా మండల ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరూ సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.



# రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి

– తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళాలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్













**కౌడిపల్లి, ప్రజా జ్యోతి, మార్చి 18:** మారుతున్న వాతావరణ పరిస్థితులు, వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.బుధవారం కౌడిపల్లి మండలం తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవకుమార్ ఆధ్వర్యంలో అధిక సాంద్రత సాగుపై కిసాన్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు. ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, పంటల నిర్వహణ, యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను సందర్శించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా కిసాన్ మేళా నిర్వహించడం జరిగిందని తెలిపారు. శాస్త్రవేత్తలు సూచించే పద్ధతులను అనుసరించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి విధానాలు అమలు చేస్తే నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు మంచి దిగుబడులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ మాట్లాడుతూ, రైతులు సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో రైతులు పాల్గొనడం ఆనందదాయకమన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ, రైతు లేనిదే దేశానికి భవిష్యత్తు లేదన్నారు. రైతులు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ వ్యవసాయం కొనసాగిస్తున్నారని, వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ ఫామ్ వంటి అంశాలపై రైతులకు సరైన అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ నల్కర్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు, రైతులు పాల్గొన్నారు.

## ముస్సిపల్ కార్యాలయంలో తై బజార్ వేలం పూర్తి

– పశువుల సంత వేలం వాయిదా – 25న మళ్లీ నిర్వహణ




**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 18:** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తై బజార్ మరియు పశువుల సంత బహిరంగ వేలం కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.తై బజార్ వేలానికి రెండు డిమాండ్ డ్రాఫ్టులు (డీడీలు) అందగా, గత ఆర్థిక సంవత్సరంలో రూ.36,20,000/- ఆదాయం వచ్చిన నేపథ్యంలో 10% శాతం పెంపుతో రూ.39,82,000/- వద్ద వేలం ప్రారంభించారు. ఈ వేలంలో తుమ్మల గణేష్, మన్మరొల్ల నాగరాజు పాల్గొన్నారు. పోటీ వాతావరణంలో సాగిన ఈ వేలంలో అత్యధికంగా రూ.43,35,000/-లకు మన్మరొల్ల నాగరాజు తై బజార్ వేలాన్ని దక్కించుకున్నారు. అనంతరం పశువుల సంత వేలం నిర్వహించగా, ఒక్కరే డీడీ సమర్పించడంతో పోటీ లేకపోవడంతో వేలం వాయిదా వేయబడింది. ఈ వేలాన్ని తిరిగి ఈ నెల 25న బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు.

### పోరాడితే మెమోలేన?

## అంగన్‌వాడీల ఆవేదన

– హక్కుల కోసం వెళ్తే వేధింపులు 'సీఐటీయూ నిప్పులు'



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** న్యాయమైన డిమాండ్ల కోసం గళమెత్తిన అంగన్‌వాడీలపై 'మెమో'ల అస్త్రం ప్రయోగించడంపై సీఐటీయూ ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఛలో హైదరాబాద్' కార్యక్రమానికి వెళ్లడమే నేరమన్నట్లుగా అధికారులు వ్యవహరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం ధ్వజమెత్తారు. హైదరాబాద్'లో ఈ నెల 16న జరిగిన ధర్నాలో పాల్గొన్న టీచర్లు, హెల్పర్లకు సంజాయిషీ ఇవ్వాలంటూ ఐసీడీఎస్ అధికారులు మెమోలు జారీ చేయడం కలకలం రేపింది. జిల్లా సంక్షేమ అధికారికి, ప్రాజెక్టు అధికారులకు ముందుగానే వినతిపత్రం ఇచ్చి వెళ్లినా, ఉద్దేశపూర్వకంగానే వేధింపులకు దిగుతున్నారని మల్లేశం ఆరోపించారు. అదనపు భారమైన బీఎల్‌ఓ విధులను అప్పగించిన ప్రభుత్వం, ఆ సేవలకు ఇవ్వాల్సిన బకాయిలను మాత్రం గాలికొదిలేసిందని విమర్శించారు. మెమోల పేరుతో అంగన్‌వాడీలను మానసిక ఆందోళనకు గురిచేయడం ఆపకపోతే, జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయూ స్పష్టం చేసింది. అధికారుల తీరు మారకుంటే అంగన్‌వాడీల ఆగ్రహానికి గురికాక తప్పదని మల్లేశం హెచ్చరించారు. సీఐటీయూ నేత కడారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చిన హామీలు అమలు

# చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

– 6 గ్యారంటీలను గాలికి వదిలేసి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ – బిజెపి రాష్ట్ర నాయకులు మతి మల్లేష్ ముదిరాజ్



**మనోహరాబాద్, మార్చ్ 18 ( ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు మనోహరాబాద్ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్, ఆధ్వర్యంలో బుధవారం మండల తాసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, మాట్లాడుతూ రాష్ట్రంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని రాష్ట్రంలో అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని,వికలాంగులకు,వితంతువులకు,వృద్ధులకు నూతన పింఛన్లు మంజూరు చేయడం లేదని,ఎన్నికల సమయంలో అనేక ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పెట్టుబడి సాయం ఎకరాకు 6000 రుపాయలు వేస్తామని చెప్పి మూడు విడతల పైసలు ఎగ్గొట్టి రైతులను మోసం చేస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒకక హామీ కూడా ఇప్పటివరకు పూరిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలండర్, నిరుద్యాగ భృతి, వృద్ధాప్య , వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్యాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమసాల పరిష్కకరం వంటి అనేక హామీలు ఇప్పటికే అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుతవంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు .మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు. రైతు భరోసా సమయానికి అందకపోవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏరపడుతోంది. అలాగే వృద్ధాప్య వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదు మండలంలో దరఖాస్తు చేసుకున్న అనేకమంది వృద్ధులు వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికి పెన్షన్లు మంజూరు కాలేదు అర్హులైన అభ్యర్థుల అందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నాము పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆ సమస్యల పరిష్కారం తక్షణమే పరిష్కరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, కాళ్లకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, మండల నాయకులు ఎర్ర కృష్ణ, బూత్ కమిటీ అధ్యక్షులు చెట్టి రాజు ముదిరాజ్,ఎర్ర శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ మంచి గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

### కొత్త సంవత్సరం

## రైతులకు శుభఫలితాలు ఇవ్వాలి

– మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 18** తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ చందాయిపేట, చేగుంట మండలాలతో పాటు మెదక్ జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ శ్రీ పరాభవ నామ సంవత్సరం మీ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని, విజయాలకు నాంది పలకాలని,కష్టాలకు ముగింపు కావాలని, ఉగాది పచ్చడి లాగా మీ జీవితం షడ్రుచుల సమ్మేళనంగా ఆనందం, విజయాలు, శాంతి, ఐశ్వర్యంతో నిండిపోవాలన్నారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడి పంటలతో వర్ధిల్లాలి.ప్రతి ఇంట్లో సిరిసంపదలు వెల్లివిరియాలి,ఆధ్యాత్మిక భావనతో కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మనలో మంచి మార్పులు రావాలని ఆకాంక్షించారు. ఈ ఉగాది మీ ప్రతి కుటుంబంలో కొత్త వెలుగులు నింపాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# అధికారుల వేధింపులు సరికావు

– మెమోల పేరుతో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌ను భయభ్రాంతులు గురి చేస్తే జిల్లా వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపడతాం

– సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి



**మనోహరాబాద్, మార్చ్ 18 ( ప్రజా జ్యోతి)**తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలనీ ఈనెల 16న చలో హైదరాబాద్ వెళ్లిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ లను నర్సాపూర్ ప్రాజెక్టు సంబంధిత అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ను అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తూ మెమోలా పేరుతో మానసికంగా వేధించడం సరైనది కాదని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి, అన్నారు. బుధవారం మనోహరబాద్ మండల కేంద్రంలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ధర్నాలో భాగంగా ఛలో హైదరాబాద్ ఈ నెల 16న వెళ్లిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కి ధర్నాకు అనుమతి లేదనే పేరుతో ఉదేశ్యపూర్వకంగా మెమోలు తీసుకొని వివరణ రాయాలని వత్తిడి చేయడం అధికారులకు తాగదని ప్రజాస్వామ్యం లో పోరాటాలు చేస్తూ హక్కులు సాధించుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. జిల్లాలో ధర్నాకు వెళ్తున్నామని ఐఔా, అన్ని ప్రాజెక్టుల అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిన కావాలనే ఇలాంటి ప్రయత్నాలు చేసి టీచర్స్, హెల్పర్స్ నీ గంధరగోళంలోకి నెట్టడం తప్ప మరో ప్రయోజనం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే అనేక పథకాలు ప్రజలకు చేరావేయడంలో టీచర్స్ పాత్ర కీలకమని గుర్తుచేసారు. అనేక వత్తిడిలతో ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం బలవంతంగా దీూా డ్యూటీలు అప్పగించిందాన్ని , దీూా సేవలు అందించిన నేటికీ ఆ డబ్బులు ప్రభుత్వం ఇవ్వలేదాన్నారు. ఇప్పటివరకు అనేకసార్లు ధర్నాకు వెళ్లిన వారికీ మెమోలు ఇచ్చిన సందర్భాలు లేవని కానీ ఈ కొత్త సంప్రదాయం ఏంటని ప్రశ్నించారు. వెంటనే మెమోలు ఇచ్చే పద్దతిని మానుకోవాలని లేనిపక్షంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ (సీఐటీయూ) యూనియన్ గా నిర్ణయాలు చేసి పోరాటాలకు పిలుపు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ( సీఐటీయూ) యూనియన్ అధ్యక్షులు ఎం నర్సింలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జిన్నా నాగరాజు డివిజన్ నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### ఆశా వర్కర్ల

## కష్టాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు



**సిద్ధిపేట , మార్చి 18 , (ప్రజాజ్యోతి) :** కరోనా కాలం నుండి ప్రజల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్ల కష్టాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు పిండి అరవింద్ యాదవ్ ఆరోపించారు. సిద్దిపేటలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు పిండి అరవింద్ యాదవ్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రభుత్వం నెలకు 18 వేల రూపాయలు వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని 26 నెలలు గడిచినా అమలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే బడ్జెట్ కేటాయించి వెంటనే హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని, రహదారి నిరోధాలు, కార్యాలయాల ముట్టడులు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి, గౌరవాధ్యక్షులు మంచే నర్సింలు, బి ఆర్ టి యు నాయకులు, ఇతర సంఘాల ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వివక్షకు మారు పేరు హరీష్ రావు

- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి
- వివక్ష గురించి హరీష్ రావు మాట్లాడటం సిగ్గుచేటు
- దుబ్బాక నియోజకవర్గ నిధులు సిద్దిపేటకు మళ్లించలేదా..?
- బూనిర్వాసితుల పరిహారంలో వివక్ష చూపలేదా..?
- రంగనాయక సాగర్‌ను టూరిజం స్పాట్‌గా చేసి మల్లన్న సాగర్ ఎందుకు చేయలేదు

**తొగుట, మార్చి 18(ప్రజాజ్యోతి):** సిద్దిపేట నియోజకవర్గానికి నిధులు ఆపివేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివక్ష చూపుతున్నారని విమర్శిస్తున్న హరీష్ రావుకు దుబ్బాక నియోజకవర్గంపై వివక్ష చూపినప్పుడు ఈ వివక్ష గుర్తుకు రాలేదా, అసలు వివక్షకు మారు పేరు ఏమైనా ఉందంటే అది హరీష్ రావే అని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. బుదవారం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 22 న నంగనూరు మండలం నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా సిద్దిపేటకు 1,070 కోట్ల నిధులు రద్దు చేశారని లేఖ రాయడం విడ్డూరంగా ఉందని, బిఆరెస్ హాయంలో దుబ్బాక నియోజకవర్గానికి నిధుల మంజూరు లో వివక్ష చూపి దుబ్బాక అభివృద్ధిని అడ్డుకొని వివక్ష చూపలేదా అని ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లాలో కట్టిన రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చిన పరిహారంలో వివక్ష చూపలేదా, సిద్దిపేట, గజ్వేల్ భూమిర్వాసితులకు ఎకరాకు 16 లక్షల చొప్పున ఇచ్చి, మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు మాత్రం 6 లక్షలు ఇచ్చి వివక్ష చూపింది నిజం కాదా అని ప్రశ్నించారు. దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేయకాపోవడం, దుబ్బాక నియోజకవర్గ విద్యార్థులకు ఒక డిగ్రీ కళాశాల నైనా మంజూరు చేయాకపోవడం, పాలిటెక్నిక్, వ్యవసాయ కళాశాల, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లు, దుబ్బాక పట్టణానికి రింగ్ రోడ్డు కు నిధులు కేటాయించకపోవడం, ఇలా ఏ రకంగా చూసుకున్నా దుబ్బాక నియోజకవర్గ ప్రజల పట్ల చూపిన వివక్ష కు హరీష్ రావు ఏం సమాధానం చెప్తారన్నారు. దుబ్బాక నియోజకవర్గానికి హరీష్ రావు చేసిన వివక్షను దుబ్బాక ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని, వివక్ష అంటే హరీష్ రావు, హరీష్ రావు అంటే వివక్ష అన్న అభిప్రాయం దుబ్బాక ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని, వివక్ష గురించి హరీష్ రావు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు గా ఉంటుందని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రజా ప్రభుత్వం లో 5 లక్షలకు పైగా నిరుపేదలకు రేషన్ కార్డుకు మంజూరు చేయడమే కాకుండా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని కొనియాడారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బిఆరెస్ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం అంతా ఇంతా కాదని, బాధ్యతారహితంగా ఖర్చులు చేసి రాష్ట ఖజానాను ఖాళీ చేసి అప్పుల పాలు చేశారని, ప్రస్తుతం ఉన్న బడ్జెట్ తోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ ఆర్థిక క్రమశిక్షణతో ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి, మంత్రి వర్గం నడుపుతున్నారని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలైనా ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు, నియోజకవర్గ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని, ఇప్పటికైనా హరీష్ రావు తన తప్పు తెలుసుకొని దుబ్బాక ప్రజలకు చేసిన వివక్ష పట్ల క్షమాపణ చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి అడ్డురావద్దని సూచించారు.



## అకాల వడగళ్ల వానతో 150 మేకల మృతి

- బాధితులను పరామర్శించిన కొప్పుల మహేష్ రెడ్డి





పరిగి, మార్చి 18 (ప్రజా జ్యోతి) : పూడూరు మండలం నిజాంపేట్ మేడిపల్లి గ్రామ శివారులో గత రాత్రి కురిసిన అకాల వడగళ్ల వాన తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఈ వర్షానికి సుమారు 150 మేకలు మృత్యువాత పడ్డాయని స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో మేకల కాపరులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూశారు. విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బాధితులను ప్రత్యక్షంగా పరామర్శించి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి మేకల కాపరులకు తగిన నష్టపరిహారం అందజేయాలని కోరారు. ఇలాంటి అకాల ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన పశుపాలకులకు ప్రత్యేక సహాయక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా పోల్కంపల్లి రైతులకు అకాల వర్షానికి భారీగా పంట నష్టం జరిగిందని గత వర్షాకాలంలో కూడా ఈ గ్రామ రైతులు పంట నష్టపోయారని అప్పుడు కూడా ప్రభుత్వం ఎటువంటి సహకారం అందించలేదు కనీసం ఇప్పుడైనా పంటలను పరిశీలించి వారికి తగు నష్టపరిహారాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ప్రజలు కూడా ప్రభుత్వ సహాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

## ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీని ఘనంగా సత్కరించిన ఆకారపు అరుణ్ పటేల్ ఘన సత్కారం

- ఐక్యంగా ముందుకు సాగుతున్న మీడియా బృందానికి ప్రశంసలు
- సేవా కార్యక్రమాలకు ఎప్పటికీ తన మద్దతు ఉంటుందన్న హామీ



ఉప్పల్ మార్చ్ 18 ప్రజా జ్యోతి : ఉప్పల్ ప్రాంతంలో మీడియా ఐక్యతకు నిదర్శనంగా ఏర్పడిన ఉప్పల్ మీడియా క్లబ్(పి & ఈ) నూతన కమిటీకి బుధవారం ఘన సత్కారం లభించింది. ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కమిటీ సభ్యులను సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఉప్పల్ మీడియా క్లబ్ (ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా) ప్రతినిధులు ఒకే వేదికపైకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. మీడియా ఐక్యత సమాజానికి సరైన సమాచారం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. మీడియా క్లబ్ సభ్యులు పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ వృత్తి విలువలను కాపాడాలని సూచించారు అలాగే ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టే ప్రతి సేవా కార్యక్రమానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## హనుమాన్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- దైవిక శక్తిని స్వచ్ఛతను పునరుద్ధరించడానికి సంప్రోక్షణ కార్యక్రమాలు



అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 18 (ప్రజాజ్యోతి) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామం నుండి ఇంజాపూర్ వెళ్లే రోడ్డు ప్రక్కన రాజీవ్ గృహకల్ప ఎదురుగా ఉన్న శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని మంగళవారం గుర్తుతెలియని దుండగులు కొందరు ధ్వంసం చేశారు.విషయం తెలుసుకున్న జైశ్రీరామ్, హనుమాన్ భక్తులు, హిందూ సంఘాల నాయకులు బుధవారం ఉదయం అక్కడకు చేరుకొని హనుమాన్ విగ్రహం ధ్వంసం చేయడంపై వారు తీవ్రంగా మండిపడ్డారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు ఎంతటి వారైనా చట్టపరంగా శిక్షించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా చోటుచేసుకున్న ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. ధ్వంసమైన హనుమాన్ విగ్రహానికి మరమ్మత్తులు చేపట్టి,దైవిక శక్తిని స్వచ్ఛతను పునరుద్ధరిం చడానికి, పవిత్ర సాంప్రదాయాల ఉల్లంఘనలకు ప్రాయశ్చిత్తంగా పరిసరాలను శుద్ధి చేసి పవిత్ర జలం పురోహితుల వేదమంత్రాలు ఆచారాలతో హనుమాన్ విగ్రహానికి సంప్రోక్షణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తొర్రూర్ గ్రామానికి చెందిన భక్తులే



కాకుండా పరిసర ప్రాంతాలకు చెందిన హనుమాన్ భక్తులు విచ్చేసి సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొని జై శ్రీరామ్,జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి, బిజెపి పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రమేష్, నక్క శివలింగం గౌడ్, కార్తీక్ గౌడ్, బండారి రణధీర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు నలపరాజు సైదులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# షడ్రుచుల సంగమమే ఉగాది

- ఉగాది పండుగ విశిష్టత....- రచయిత ఉస్మాన్ అలీ



పరిగి, మార్చి 18 (ప్రజాజ్యోతి) : తెలుగువారికి ఉగాదితో కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. దీన్ని సంవత్సరాది అని పిలుస్తారు. తెలుగు తొలి సంవత్సరం, "ప్రభవ' నుండి –, "అక్షయ "నామ సంవత్సరం వరకు 60 సంవత్సరాలు ఇంతవరకు ఉన్న గత సంవత్సరం శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం ఈరోజు ఉగాది నుండి శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రారంభం తెలుగు సంవత్సరాలలో ఇది 40వ సంవత్సరం బ్రహ్మదేవుడు సృష్టిని చైత్ర శుద్ధ పాడ్యమినాడు ప్రారంభించినట్లు పురాణాలు చెబుతున్నవి. ఆది యుగం ప్రారంభమైన ఆరోజు యుగాది. యుగం ఆది=యుగాది కాలక్రమంలో ఉగాదిగా మారింది. షష్రుచుల సమ్మేళనం ఉగాది ఇందులో తీపి, చేదు, పులుపు, ఉప్పు, కారం, వగరు అనే రుచులు ఉంటాయి. జీవితంలో ఎదురయ్యే సుఖాలు, కష్టాలు, ఆశ్చర్యాలు బాధలు వంటి అనుభవాలను సమానంగా స్వీకరించాలని సందేశాన్ని ఇస్తుంది. లోకం అంతటికీ శుభం కలగాలని ఆశిస్తూ, ఉగాదిని ఆహ్వానిద్దాం. ఉగాది పండుగ సందర్భంగా సాహిత్య రచయితగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు గ్రహీత ఎండి ఉస్మాన్ అలీ పండుగను పురస్కరించుకొని వ్రాసిన కవిత

..ఉగాది ..... కవిత్వం : ఉప్పొంగే ఉత్సాహం .. చిగురించే సంతోషాల.
విరబూసే వసంతాల.. ప్రేమానురాగాల ఉగాది
కొత్త ఆశలు ఆశయాల వారధి... ఈ ఉగాది

గత శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం నేర్పిన పాఠాలు గుర్తుపెట్టుకుందాం.. నూతన శ్రీ పరభావ నామ సంవత్సరానికి స్వాగతం పలుకుదాం.... ఉగాది ఉషోదయపు ఉషస్సులు మీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ..కోరుకుంటూ... మీకు మీ కుటుంబ సభ్యులందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు... ఈ ఉగాది షడ్రుచుల సంబరాలను తెచ్చింది. షడ్రుచులలో వేప పువ్వు రక్తాన్ని శుద్ధి చేస్తుంది. రోగ నిరోధక శక్తినిస్తుంది. ఔషధ గుణాలు గలది బెల్లం అందరి నోరు తీపిమయం చేస్తుంది.

మామిడి పులుపు సౌందర్యానికి చిహ్నం చర్మ ఆరోగ్యానికి రక్షణ నిస్తుంది. ఆలోచన శక్తిని పెంచే చింతపండు మనసుకు ఆనందాన్ని కలిగిస్తుంది. రక్తప్రసరాన్ని నియంత్రించే ఉప్పు కారం లేకుంటే రుచి పుట్టదు కదా ! అందుకే ప్రతిపాకంలోనూ ప్రఖ్యాతిగాంచింది. మనసుకు ఉత్తేజపరిచే నెయ్యి రుచిగా ఉంటూ... జ్ఞాపక శక్తిని పెంచుతుంది శరీరానికి శక్తిని ఇస్తుంది... ఈ షడ్రుచుల సంగమమే ఈ ఉగాది.. ప్రపంచం అంతటికీ శుభం కలగాలని ఆశిస్తూ.. అందరికీ పేరుపేరునా ఉగాది శుభాకాంక్షలు..

కవిత్వం రచయిత
ఎండి ఉస్మాన్ అలీ
ప్రధానోపాధ్యాయులు

## కొప్పుల హరీశ్వర్ రెడ్డి జయంతి సందర్భంగా బాలసదనంలో అన్నదానం





పరిగి, మార్చి 18 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణంలో జనహృదయనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల హరీశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, సతీమణి ప్రతిమారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, శ్రీ దీప్తి రెడ్డి దంపతులు పరిగి పట్టణంలోని బాలసదనంలో బాలికలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి, వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం బాలికలతో ముచ్చటిస్తూ, వారి అవసరాలను తెలుసుకున్నారు. అదేవిధంగా పరిగి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మహేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కొప్పుల హరీశ్వర్ రెడ్డి పరిగి నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహానుభావుడని గుర్తు చేశారు. ఆయన పరిగి నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం విశేషమని తెలిపారు. 2001 నుండి 2003 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో చలివేంద్రం ప్రారంభం

## వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యం






ఉప్పల్ మార్చ్ 18 ప్రజా జ్యోతి : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్ పీర్జాదిగూడ లోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో కొల్తూరు సాయి కుమార్ తల్లి దండ్రులు అనసూయ, యాదయ్యల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,చేరుకు మహేష్ గౌడ్ అతిథులుగా పాల్గొన్నారు.? ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లా డుతూ.. పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో సాయి కుమార్ ఈ చలివేంద్రాన్ని




ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.? సమాజంలో తోటి వారికి సాయం చేయాలనే ఆలోచన గొప్పది. వేసవి కాలంలో దాహంతో ఉన్న వారికి మంచినీరు అందించడం అన్నిటికంటే మిన్న.సాయి కుమార్ లాంటి యువకులు ముందుకు వచ్చి ఇలాంటి సేవా శ్రీకార్యక్రమాలు చేపట్టడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది.? ఈ చలివేంద్రం ద్వారా వేసవి కాలం ముగిసే వరకు నిరంతరం శుభ్రమైన మంచి నీరు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమేష్ రెడ్డి, రాజు గౌడ్, సాయి రెడ్డి, సందీప్ చింటు, బంటీ, జంగయ్య, ఇర్ఫాన్, నవీన్, మహేందర్, సందీప్ రెడ్డి, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన

- ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలానగర్ పోలీసుల అవగాహన కార్యక్రమం..!
- యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి తమ ఉజ్వల భవిష్యత్తును కాపాడుకోవాలి
- ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, బాలానగర్ సీఐ నర్సింహా రాజు




బాలానగర్, మార్చి 18 (ప్రజా జ్యోతి) : 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో 'సైబర్ క్రైమ్ – మాదక ద్రవ్యాల దుర్వినియోగం' పై అవగాహన కార్యక్రమం బాలానగర్ పరిధిలోని విజన్ మోడల్ హై స్కూల్ లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు డ్రగ్స్ యువత జీవితాన్ని నాశనం చేస్తాయని మత్తుకు బానిసలైతే నేరాలు, ఆకృత్యాలకు దారి తీస్తాయని ఏసీపీ అన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ ఉజ్వల భవిష్యత్తును సంరక్షించుకోవాలని అయన సూచించారు. యువతకు ఎంతో భవిష్యత్తు ఉందని ఈ క్రమంలో ప్రస్తుత సమాజంలో ఎంతో అప్రమత్తతగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఏసీపీ నరేష్ రెడ్డి సూచించారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం సామాజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తుందని మత్తుపదార్థాలు సమాజంలో వినాశకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయని, వాటి నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని సీఐ రాజు సూచించారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం సైబరాబాద్ పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చైల్డ్ రైట్స్, పోక్సో చట్టాల గురించి, విద్యార్థుల పై సోషల్ మీడియా ప్రభావం ఏ విధంగా ఉంటుందో సూచించారు. తదుపరి బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరని, ఇది ప్రమాద సమయాల్లో తలకు తీవ్రమైన గాయాలు కాకుండా, మెదడు దెబ్బతినకుండా రక్షిస్తుందని, హెల్మెట్ ధరించడం వల్ల మరణ ప్రమాదాన్ని 63–88% వరకు తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఇది కేవలం చట్టపరమైన నియమం మాత్రమే కాదని, మీ కుటుంబ భద్రతకు బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ మోడల్ హై స్కూల్ కరెస్పాండెంట్ రాజేష్ బాబు, బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, స్థానిక నాయకులు పులి శివ కుమార్ గౌడ్, సదా గౌడ్, శ్రీకాంత్ గౌడ్, స్కూల్ టీచర్స్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ వాడితే జీవితాలే నాశనం






యలాల్ మార్చ్ 18 ప్రజాజ్యోతి : డ్రగ్స్ వాడితే జీవితాలు సర్వనాశనం అవుతాయని యాలాల మండల మాజీ సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం యాలాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు.. పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మొయినాబాద్ తన ఫామ్ హౌస్లో డ్రగ్స్ చేయిస్తూ పోలీసులు పట్టుబడ్డ సంగతి అందరికి తెలుసునని అన్నారు.. ముఖ్యంగా యువత గంజాయి డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంఘం కుర్దు అనుమంతు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అయ్యగల్ల భీమప్ప, యలల గ్రామ సర్పంచ్ శివయ్య, మాజీ కోఆప్షన్ల సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీధర్, డైరెక్టర్ మొగులయ్య బీసీ సెల్ అధ్యక్షులు అమృతయ్య, మైపాల్ యాదవ్, నాగయ్య బుర్నపురి నర్సింలు, చెన్నారం సర్పంచ్, తిమ్మాయిపల్లి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, అనుసారం సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే జారిపడితే ప్రమాదమే




బషీరాబాద్ మార్చి 18 ప్రజాజ్యోతి : బషీరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం రోజు రాత్రి కురిసిన సల్ప వర్షానికి అంబేద్కర్ విగ్రహం నుంచి టెలిఫోన్ భవనం వరకు ఉన్న మట్టి రహదారి పూర్తిగా చిత్తడిగా మారింది దీంతో టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనదారులు మాత్రమే కాకుండా నిత్యం ఈ మార్గంలో సందర్శించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నగా జారిపడిన ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వెంటనే అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు సౌకర్యం కల్పించేలా వారు కోరుతున్నారు.

## పారిశుద్ధ్య కార్మికురాలి కుటుంబానికి జీఎస్ సేవా సమితి ఆర్థిక సాయం



అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 17 (ప్రజాజ్యోతి) : నిరుపేద విద్యార్థులకు, అనాథలకు, అభాగ్యులకు ఇలా ఎందరికో సాయం అందజేస్తూ నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ అందరి చేత అభినందనలు అందుకుంటుంది జిఎస్ సేవాసమితి. తాజాగా కుంట్లూరు డివిజన్ 51 పరిధిలోని తారామతి పెట్ గ్రామానికి చెందిన కోరని పెద్ద లక్ష్మమ్మ వృత్తిరీత్యా పారిశుద్ధ్య కార్మికురాలు. ఈ క్రమంలో ఆమె బుధవారం మృతి చెందింది. సమాచారం అందుకున్న జిఎస్ సేవాసమితి చైర్మన్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ మృతురాలి ఇంటికి వెళ్లి ఘనంగా నివాళులర్పించారు.వారి దీనస్థితిని కల్లారా చూసి చలించిపోయిన ఆయన వారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయంగా 5000 రూపాయల నగదును అందజేశారు.వారి కుటుంబానికి అండగా ఉంటానంటూ వారికి కొండంత భరోసా కల్పించి కుటుంబ సభ్యుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపారు. అనంతరం గ్యారాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు అందించే సేవలు ఎంతో గొప్పవన్నారు.వారి శ్రమ ఫలితంగానే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. ఆమె కుటుంబ సభ్యులు ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమైన విషయం అన్నారు.జిఎస్ సేవాసమితి తరపున నిరుపేదలకు సేవ చేసుకునే భాగ్యం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నాను.జిఎస్ సేవాసమితి ఎల్లవేళలా నిరుపేదల సేవలో తరిస్తుందన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

**– తహసిల్దార్‌కు బిజెపి నాయకుల వినతి**



**నేరడిగొండ మార్చి 18 (ప్రజాజ్యోతి) :** ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్వోకు వినతి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలు' సహా అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నేరడిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం, ఫసల్ బీమా పథకాన్ని వర్తింపజేయడంలో నిర్లక్ష్యం వహించడం అన్యాయమని మండిపడ్డారు. కేవలం రైతులనే కాకుండా, మహిళలకు ఇస్తామన్న రూ. 2500 సాయం, నిరుద్యోగ భృతి, మరియు ఇతర సంక్షేమ పథకాలను గాలికొదిలేసి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు. తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించి, హామీలను నెరవేర్చకపోతే బీజేపీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు అడెపు రమేష్, సురేష్, మండల ప్రధాన కార్యదర్శి రజింత్, ఓబీసీ మోర్చా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గట్టు నారాయణ, పెద్ద బుగ్గరం ఉప సర్పంచ్ జలపాత్, వార్డు మెంబర్ ధన్ రాజ్, సీనియర్ నాయకులు పి.వి రమణ, బక్రే శంకర్, పరశురాం, శ్రీధర్ రెడ్డి, ధృవ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేద సూత్రాలను దూషిస్తూ

**బ్రాహ్మణులపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శాసనసభ్యునిపై కఠిన చట్టారీత్యా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తూ సిర్పూర్ (టి) తాహసిల్దార్ రహీముద్దీన్‌కు వినతి పత్రం సమర్పించిన బ్రాహ్మణ సేవా సమాఖ్య**

**మార్చి 18, సిర్పూర్(టి)నియో జకవర్గస్థాయి:ప్రజాజ్యోతి ప్రతినిధి :** బ్రాహ్మనులపై వేద మాత్రాలను దుషిస్తూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన వాక్యా లకు నిరసనగా సిర్పూర్ (టి) బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం మండల తహసీల్దార్ రహీముద్దీన్ కు పిర్యాదు చేశారు.ఈ సందర్బంగా డిడిఎన్ఎస్ అర్చకసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగు సత్యనారా యణ శర్మ మాట్లాడుతూ... తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యే సామెల్ బేషర్తుగా బ్రాహ్మణ సమాజానికి. అర్చక సంఘం కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తుంగతుర్తి శాసన సభ్యుని పదవికి అనర్హుడుగా ప్రకటించా లని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో డిడిఎన్ఎస్ అర్చక సంఘం మండల ఇంచార్జ్ వజ్జల జగదీష్ శర్మ,జిల్లా ఉపాధ్యక్షులు మామిడి పెల్లి నరేష్ శర్మ,అర్చకు లు. వజ్జల రమేష్ శర్మ,మామిడి పెల్లి దత్తన్న,మామిడి పెల్లి గిరీష్ ఆయా దేవాలయాల అర్చకులు పాల్గొన్నారు.

## పర భవనామ సంవత్సరమా సంతోషంగా నీ ప్రవేశానికి స్వాగతాలు

**నేరడిగొండ మార్చి 18 (ప్రజాజ్యోతి) :** గడిచిన సంవత్సర గతమంతా యుద్ధ భయాలు,? ప్రకృతి ప్రకోపాలు పంట నష్టాలు. జీవిత కష్టాలు
- ఎన్నో ఎన్నెన్నో,
- పరక్రమముతో వాటిని ఎదురొడ్డాలి
- పరాభవమైన ప్రతిఘటించి నిలబడాలి
- ఈ ఏడు అందరి హృదయ ఎదలో శుభాలు వెల్లి విరియాలి.?.?.?
- సుఖ సంతోషాలు గడప గడపను తట్టాలి.?
- ఆనంద శాంతి పుష్పాలు వికసించాలి.?
- యుగయుగాల ఆదివి,?
- తెలుగు సంవత్సర ఆరంబానివి.?.?
- ఉగాదిగా మా ముందు నిలిచే నీవు.?
- వసంత రుతు ఆకుపచ్చ అందానివి.?.?
- కోకిలమ్మ తీయని గానాల పలకరింపు నీవు.?
- రైతుల ఇంటింటా మామిడి తోరణాల సింగారింపు నీవు.?
- తీపి బూరెల తీయని దానివి నీవు.?.?
- ఆరు రుచుల మేలవింపు ఉగాది పచ్చడి నీవు.?.?
- ఆదాయ వ్యయ అవమాన గౌరవాల భవిష్యత్ బాగోగుల పంచాంగ శ్రవణానివి.?
- మా ఆది పండుగగా నిన్ను ఆనందంగా ఆదరించి స్వాగతిస్తున్నాం.
- తెలియని భయమేందో, మమ్ముల వెంటాడుతుంది.?
- మానవత్వం చచ్చిన మానవ మృగాల మధ్య మమ్ముల నిలబెడుతున్నావు.?
- ప్రపంచ యుద్ధ వాతావరణాల మధ్య మానవుల నిలబెడుతున్నావ్.?
- మా ఉరుకుల పరుగుల జీవితాన్ని పరీక్షిస్తున్నావ్.
- యుద్ధ కాలసర్పాన్ని?
- మానవ మృగ రాక్షస తెంపరితనాన్ని?
- కాల విష నాగు వై కాటు వేయి?
- మంచి ఎవరో చెడ్డ ఎవరో పరీక్షించు.?
- తప్పులుంటే శిక్షించు.
- మంచి వాళ్ళని ఎప్పుడు రక్షించు.
- (గడ్డం భీమ్ రెడ్డి,? కుమారి)?

## యువత.. దేశ భవిత

**– గంజాయి రహిత గ్రామం రాష్ట్రం దేశంగా మార్చాలి**
**– యువత దురలవాట్లకు దూరంగా ఉండాలి**
**– దేశ భవిష్యత్తు పునర్నిర్మాణంలో యువతే కీలక పాత్ర**
**– అంటీ డ్రగ్ న్యూరోటిక్ డీఎస్పీ సోమనాథన్**
**– భవిష్యత్తు భద్రమే ముద్దు–ఛిద్రం వద్దు**
**– మార్పుకు నాంది యువత**
**– సిఐ గురు స్వామి**





**బోథ్, మార్చి 18 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని కౌఠ బి గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈగల్ ఫోర్స్ తెలంగాణ ప్రత్యేక బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్యేక అధికారి డీఎస్పీ సోమనాథన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అణిచివేతనే మొదటి కవచం అని గ్రామాల్లో యువత వ్యసనాల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని వాటికి అడ్డుకట్ట పడాలంటే ప్రజల సహకారం తోనే సాధ్యం అని అన్నారు. అనంతరం బోథ్ సిఐ గురు స్వామి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం తోనే భవిష్యత్ కీ బాటలు అని వ్యసన కార్యక్రమాల పట్ల తమకు సమాచారం అందించి మార్పు కీ భాగస్వామ్యం అవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వామి, ఉప సర్పంచ్ రమణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శశిధర్ రెడ్డి, యువకులు వెండి సోమేశ్వర్, అబ్దుల్, పృథ్వి, గ్రామస్థులు పెద్దలు పాల్గొన్నారు.

## బుగ్గారం (బి) గ్రామంలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది





**నేరడిగొండ మార్చి 18 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం బుగ్గారం( బి) గ్రామంలో సార్వత్రిక రోగనిరోధక శక్తి (యూనివర్సల్ ఇమ్యునైజేషన్) కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పవార్ రవీందర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పర్యవేక్షించారు. ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయించడం ద్వారా ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పించవచ్చని తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి వడదెబ్బ మరియు పోషకాహారం పై అవగాహన కల్పించారు. హెచ్ ఈ ఓ పవర్ రవీందర్ మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్న సందర్భంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు 12 గంటలు దాటితే బయటకు వెళ్ళకూడదు అని ఒకవేళ వాంతులు విరోచనాలు జ్వరం వస్తే ఓఆర్ఎస్ పొడరుని సకాలంలో తీసుకోవాలని ఒకవేళ తీవ్రత ఎక్కువైతే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించాలని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కూడా పోషకాహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు. ఇందులో ఆరోగ్య పర్యవేక్షకులు సంతోష్ సర్, ఏఎన్ఎం సౌందర్య తదితరులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు జిల్లా కేంద్రంలో తెలుగు పరాభవ నామ సంవత్సరాది ఉగాది ఉత్సవాలు

- పాల్గొననున్న ఎమ్మెల్యే బిజెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి
- వేద పండితులు నరసింహామూర్తిచే పంచాంగ శ్రవణ కార్యక్రమం




**ఖానాపూర్ మార్చి 18(ప్రజా జ్యోతి) :** హైందవ సాంప్రదాయ నూతన తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉగాది ఉత్సవ సమితి వర్కింగ్ అధ్యక్షులు పొన్నం నారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శి నవయుగ మూర్తులు ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమం గురువారం ఉదయం 10 గంటలకు శివాజీ చౌక్‌లోని ఆర్కే కన్వెన్షన్ హాల్ నిర్మల్ జిల్లాలో జరగనున్న కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు తెలంగాణ బిజెపి ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రముఖ నాయకులు కాకతీయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు మాజీ వి సత్యనారాయణ గౌడ్ బిజెపి నాయకులు రావుల రామనాథ్ అయ్యన్న గారి భూమన్న పద్మాలయ కవి కంటి డాక్టర్ యు కృష్ణంరాజు డాక్టర్ దామెర రాములతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొనడం ఉన్నారని అదేవిధంగా ఉగాది తెలుగు సంవత్సరం సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఖానాపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర పురోహితులు వేద పండితులు చక్రపాణి నరసింహమూర్తి ద్వారా నిర్వహిస్తున్నామన్నారు.

**తెలంగాణ జానపద కళా జాతర :** తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా తెలంగాణ జానపద కళా జాతర ఆధ్వర్యంలో జబర్దస్త్ టీం సునామి సుధాకర్ ప్రవీణ్ వినోదిని కళాకారులు తోపాటు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణంతో పాటు నిర్మల్ జిల్లాలోని వివిధ ప్రాంత ప్రజలు శ్రేయోభిలాషులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉగాది ఉత్సవ సమితి కమిటీ సభ్యులు తెలిపారు.

## అకుంఠిత దీక్షతో పీహెచ్‌డీ సీటు సాధింపు



**మంచిర్యాలప్రతినిధి మార్చి18(ప్రజాజ్యోతి) :** మన సమాజంలో కష్టపడి చదువుకుంటే అసాధ్యం అనేది ఏదీ లేదని నిరూపించిన యువకుల్లో నైతం మహేష్ ఒకరు.మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి మండలం కొండంపేట గ్రామానికి చెందిన ఈ కోయ తెగ యువకుడు తన పట్టుదలతో, విద్యాప్రేమతో ప్రతిష్టాత్మకమైన శాతవాహన విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగంలో పీహెచ్‌డీ అడ్మిషన్ సాధించడం గర్వకారణం. సాధారణ కుటుంబంలో జన్మించిన మహేష్, తండ్రి నైతం శంకరయ్య, తల్లి చిన్నక్కల సంతానంగా ఎన్నో ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ఎదుర్కొంటూ తన విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు. ప్రాథమిక స్థాయి నుండి పీజీ వరకు ప్రతి దశలోనూ తెలుగు భాషపై ఉన్న మక్కువతో అతను విశేష ప్రతిభ కనబరిచాడు. తెలుగు సాహిత్యంపై అతనికి ఉన్న ఆసక్తి,గిరిజన ప్రాంతాల విద్యా సమస్యలపై అవగాహన,తమ సంస్కృతి మరియు సంప్రదాయాలను అక్షరబద్ధం చేయాలనే సంకల్పం అతన్ని పరిశోధన వైపు నడిపించాయి.ఇటీవల నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్ )లో అత్యుత్తమ ర్యాంక్ సాధించడం ద్వారా అతను తన ప్రతిభను మరోసారి చాటిచెప్పాడు.ఈవిజయంతో శాతవాహన విశ్వవిద్యాలయంలో పరిశోధక విద్యార్థిగా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ "మా కోయ జాతి సంస్కృతి, సంప్రదాయాలు మరియు భాషా వైవిధ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం నా లక్ష్యం. తెలుగు సాహిత్యంలో పరిశోధన ద్వారా మన మూలాలను తెలుసుకోవాలని కోరుకుంటున్నాను," అని తెలిపారు. తన విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులతో పాటుగా గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.గిరిజన ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్‌గా పనిచేసిన మహేష్ ఈ విజయంతో మరింత గుర్తింపు పొందాడు.అతను సాధించిన ఈ ఘనతపై ఏబీవీపీ మంచిర్యాల జిల్లా వ్యవస్థ ప్రముఖులలో ముఖ్యనేత చెట్టి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయం గిరిజన యువతకు స్ఫూర్తిదాయకమని వారు అభినందించారు. నైతం మహేష్ ప్రయాణం ప్రతి యువకుడికి ఒక స్ఫూర్తి.పరిస్థితులు ఎలా ఉన్నా,సంకల్పం,కృషి ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మహేష్ నిరూపించారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలి - కలెక్టర్ హరిత





**సిర్పూర్ (టి) నియోజకవర్గస్థాయి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి18, :** మార్చి:18 పదవ తరగతి వార్షిక పరీక్షలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని, కలెక్టర్ హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ అకస్మిక తనిఖీ నిర్వహించి పరిక్ష తీరును పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు పదవ తరగతి పరీక్షలను ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షల కొరకు 38 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని 6948 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు, త్రాగు నీరు, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచమన్నారు. జిల్లాలో 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రతి పరీక్ష కేంద్రానికి సిట్టింగ్స్ స్క్వాడ్ బృందాలు, విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సుపరిండెంట్, డిపార్ట్ మెంటల్ అధికారి,ఇన్విజిలేటర్లు, పాల్గొన్నారు.

## జిల్లాలో వాతావరణ మార్పుతో చిరుజల్లులు

**మంచిర్యాల రూరల్ మార్చి 18 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలోని పలు చోట్ల గత రెండు రోజులుగా అనేక ప్రాంతాల్లో నమోదవుతున్న చిరుజల్లులు, ఉరుములు, గాలివానలు వాతావరణంలో చోటుచేసుకుం టున్న మార్పులకు సంకేతమని వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా తమిళనాడు ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం మరియు బంగాళాఖాతంలో ఉన్న తేమ గాలుల ప్రభావంతో ఈపరిస్థితి ఏర్పడినట్లు అధికారులు తెలిపారు.వాతావరణశాఖ నిపుణుల అంచనా ప్రకారం బంగాళాఖాతం నుంచి వచ్చే తేమ గాలులు ఈస్టర్లీ వేవ్స్ రూపంలో దక్షిణ భారతదేశం మీదుగా ప్రయాణించి తెలంగాణ రాష్ట్రానికి చేరుకుంటు న్నాయి. ఈతేమ గాలులు స్థానికంగా ఉన్న వేడి గాలులతో కలిసినప్పుడు మేఘాల ఏర్పా టుకు దారితీస్తూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు కారణమవు తున్నాయి. రాష్ట్రంలోని మంచిర్యాలతో పాటుగా ఇతర జిల్లాల్లో గాలుల వేగం పెరగడం,ఉరుములు, మెరుపులు నమోదవడం గమనార్హం. ఈమార్పులు సాధారణంగా వేసవి ప్రారంభంలో కనిపించవు. మార్చి నెలలో ఈవిధంగా వర్షపాతం నమోదవడం అకాల వర్షాలుగా అధికారులు పరిగణిస్తారు.అకాల వర్షాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో కోత దశలో ఉన్న పంటలకు నష్టం కలిగే అవకాశం ఉందని అధికారులు సూచించారు. అదేవిధంగా గాలివానల కారణంగా చెట్లు కూలడం,విద్యుత్ అంతరాయం వంటి సమస్యలు తలెత్తే అవకాశముంది. ఈ వర్షాల కారణంగా తాత్కాలికంగా ఉష్ణోగ్రతలు తగ్గినప్పటికీ, రాబోయే రోజుల్లో మళ్లీ వేడి తీవ్రత పెరిగే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ప్రజలు ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద నిలబడకుండా,అవసరమైతే ఇంట్లోనే ఉండాలని,రైతులు తమ పంటలను రక్షించే చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వాతావరణంలో జరుగుతున్న ఈ మార్పులు దీర్ఘకాలిక వాతావరణ మార్పుల ప్రభావానికి సంకేతంగా భావించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



## త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

**బోర్లు వేయించిన సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న**



**లోకేశ్వరం మార్చు 18 (ప్రజాజ్యోతి) :** సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు శాయ శక్తుల కృషి చేస్తానని అబ్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న అన్నారు బుధవారం రోజున ఆమె వడ్డెర కాలనీవాసులకు నాయకపోడు ఆరాధ్య దైవమైన భీమన్న ఆలయంలో బోర్లు వేయించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తానని ఆమె అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అండదండలతో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో దశల వారిగా సమస్యలను పరిష్కరిస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు ఉప సర్పంచ్ సాయినాథ్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు బ్యాగులు పంపిణీ చేసిన ఆర్మీ జవాన్ - ప్రవీణ్



**నేరడిగొండ మార్చి 18 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఈరన ప్రవీణ్ తన కుమారుడు లక్షిత్ పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో 30 మంది పిల్లలకు స్కూల్ బ్యాగులు బహుకరించారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా పిల్లలను సంతోషపర చాలని ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపకంగా పిల్లలకు బహుమానాలు ఇస్తుంటానని, ఇదేవిధంగా ప్రతి సంవత్సరం కూడా మరెన్నో బహుమతులు ఇవ్వాలని అనుకుంటున్నాను అని తెలియజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఆర్మీ జవాన్ ప్రవీణ్ సుకన్యాను శాలు వాతో సన్మానించి అభినందించారు. ఇందులో అంగన్వాడి సిహెచ్.సుమలత, వార్డు సభ్యులు, జాదవ్ ఆకాష్ పింకీ, బూతి అడేళ్లు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## కార్యాలయ ఆవరణలో మద్యం సీసా కలకలం

**మంచిర్యాల రూరల్ మార్చి 18 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మద్యం సీసా కనిపించడం స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. కార్యాలయ పరిధిలోనే బీరు/మద్యం సీసా ఉండటం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కార్యాలయ సిబ్బంది మద్యం సేవించి సీసాలను అక్కడే వదిలారా,లేక బయటివారు వచ్చి విసిరివెళ్లారా అన్నది స్పష్టంగా తెలియక ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలోనే ఇలాంటి పరిస్థితులు కనిపించడం దుర దృష్టకరం అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. "కార్పొరేషన్ కార్యాలయం పరిశుభ్రంగా లేకపోతే నగరాన్ని ఎలా శుభ్రంగా ఉంచగలరు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కార్పొరేషన్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

## నవోదయ ఫలితాలలో సత్తా చాటిన విజ్ఞాన్ విద్యార్థులు











**జన్నారం, మార్చ్ 18 (ప్రజాజ్యోతి) :** నవోదయ ఫలితాలలో విజ్ఞాన్ సూపర్ 30 క్యాంపస్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారని డైరెక్టర్ పడమటింటి రంజిత్ తెలిపారు.జన్నారం పట్టణంలో గత సంవత్సరం ప్రారంభించిన విజ్ఞాన్ సూపర్ 30 క్యాంపస్ లో విద్యార్థులకు నవోదయ,సైనిక్ తదితర పోటీ పరీక్షలకు తాము ప్రత్యేక శ్రద్ధతో కోచింగ్ ఇవ్వడం వల్లనే విద్యార్థులు జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించారన్నారు.గత సంవత్సరం డిసెంబర్ నెలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆరవ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షకు వ్రాసారు.మంగళవారం ప్రకటించిన ఫలితాలలో అర్హత పొంది సీట్లు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీట్లు సాధించిన విద్యార్థులు ఎల్.సహస్ర, ఎల్. షైనిక, టి.శ్రీ హర్షిని,బి.అక్షిత్ రాజ్,కే.నిహిత్ లను డైరెక్టర్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రంజిత్ మాట్లాడుతూ... స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఐదుగురు విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై తమ సంస్థకు గర్వకారణంగా నిలిచారని, విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దివ్య జ్యోతి, గంగా రెడ్డి, గంగరాజు గౌడ్,తదితరులు ఉన్నారు.

### వైష్ణవి హత్య కేసులో రిమాండ్‌కు హరిబాబు

జగిత్యాల,మార్చి 18(ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లాలో సంచలనం సృష్టించిన యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో తాజా పరిణామాలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటూ అందరినీ అలరించిన ఓ యువతి, అదనపు కట్నం వేధింపులకు బలి కావడం అత్యంత విచారకరం. ఈ కేసులో పోలీసులు వేగంగా స్పందించి నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడు హరిబాబు, వైష్ణవిని అదనపు కట్నం కోసమే హత్య చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ హత్య కేవలం హరిబాబు ఒక్కడే చేశాడా..? లేదా కుటుంబ సభ్యుల ప్రోద్బలం ఏమైనా ఉందా? అనే కోణంలో పోలీసులు సమగ్రంగా విచారిస్తున్నారు. ఘటనా స్థలంలో లభించిన క్లూస్, ఫోరెన్సిక్ ఆధారాలు ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించనున్నాయి.

# కేంద్రమంత్రి గడ్కరీతో రాహుల్, ప్రియాంకల భేటీ

## బస్ అండ్ ట్రక్ డ్రైవర్స్ సమస్యలపై చర్చ

న్యూఢిల్లీ,మార్చి 18(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా బుధవారంనాడు పార్లమెంటు హౌస్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలుసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. దీనికి ముందు, స్మాల్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రతినిధి బృందం సభ్యులు రాహుల్ గాంధీ కలుసుకున్నారు. సవరించిన నిబంధనల వల్ల ధరలు, లైసెన్సులు పొందడంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. నూతన రెగ్యులేటరీ ప్రమాణాలు, హెచ్చు ఫీజుల వల్ల తాము వ్యాపారాలను మానుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని, ఇందువల్ల తామ జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుందని వివరించారు.గడ్కరితో సమావేశానంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ, లైసెన్స్ ప్రక్రియ ఖరీదైన వ్యవహారంగా మారడం, కాలహరణం జరుగుతుండటం వంటివి చోటుచేసుకుంటున్నాయని, ఈ విషయాన్ని గడ్కరి దృష్టికి తెచ్చామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని గడ్కరి హామీ ఇచ్చినట్టు తెలిపారు.





































## అకాల వర్షంతో పంటలకు తీవ్ర నష్టం

కరీంనగర్,మార్చి18(ప్రజాజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గత అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు కురిసిన వర్షానికి పలుచోట్ల పెద్దఎత్తున పంట నష్టం తలెత్తింది. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. పెద్దపెల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి, మంగపేటల్లో తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న పంట నేలరాలింది. కరీంనగర్ జిల్లా వీణవంకలోనూ అపార పంటనష్టం జరిగింది. నర్సింగాపూర్‌లోనూ మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతింది. కొన్ని చోట్ల మామిడి పిందెలు రాలిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గత రాత్రి కురిసిన వడగండ్ల వానకు.. చేతికొచ్చిన పంట నేలరాలింది. భారీగా పంట నష్టం తలెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

























## సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆత్మహత్య

నాగర్ కర్నూల్,మార్చి18(ప్రజాజ్యోతి): మండలంలోని వనపట్ల గ్రామానికి చెందిన నాగర్ కర్నూల్ మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి(60) ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం భార్య, కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో తన కంకర క్రషర్ వద్ద ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన భార్య గమనించి కొల్లాపూర్ చౌరస్తాలోని గాయత్రి హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్ రెడ్డి గతంలో నాగర్ కర్నూల్ వైస్ ఎంపీపీగా పనిచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగిల్ విండోగా బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం పదవి ముగిసిపోయే వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు.













Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967